నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

సర్వేలో తప్పులు లేకుండా చూసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

కుల గణన సర్వే లో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. మండలంలోని తురుకల సోమారం, గోరుగుట్ట తండా, గుంటూరుపల్లి,శ్రీనగర్ గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల గణన సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే లో తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలుచేశారు.ఎన్యూమరేటర్లు అందరూ నిర్దేశించిన సమయంలో వారికి కేటాయించిన ఇళ్లను ప్రతి రోజూ 10 నుండి 15 ఇళ్లను సర్వే చేయవలసిందిగా ఆదేశించారు. మండలంలోని పెద్ద తండా లో జరగుతున్న సర్వేను మండల ప్రత్యేకాధికారి ఎం.నీరజ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓపాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, ఆయా గ్రామాల ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది వెంకన్నజాదవ్‌కు ఎమ్మెల్యే సత్కారం



నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలోని గొట్లకొండ కు చెందిన మాలోత్ వెంకన్న జాదవ్‌ను ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు బుధవారం ఆయన నివాసంలో పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన బిడ్డలు ఇప్పుడిప్పుడే చైతన్యవంతులు అవుతున్నారని, వివిధ రంగాలలో గిరిజన బిడ్డలు ముందు ఉండాలని ఆకాంక్షించారు. తండాల్లో ఉన్న గిరిజనులు ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థానంలో ఉండాలని కోరారు. వారి ఉన్నత చదువుల కోసం తన వంతు సహాయ సహకారాలు వుంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామ అధ్యక్షులు గడ్డం జనార్దన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజేందర్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ ఉద్యమ నేత ప్రొఫెసర్ యాదగిరి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఒక ప్రొఫెసర్ గా ఉంటూనే పీడత రైతుల సమస్యలపై నిరంతరం పోరాడి, రైతు ఆత్మహత్యలపై పరిశోధన చేసి పుస్తకాలను రచించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ యాదగిరి ఆచార్యులు అని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. వరంగల్ అబ్బనీ కుంటలోని రైతు భవన్ లో బుధవారం తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రొఫెసర్ యాదగిరి ఆచార్యుల సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యల నివారణకు యాదగిరి ఎంతో కృషి చేశారని కొనియాడారు. యాదగిరి మతి రైతులకు రైతాంగ ఉద్యమాలకు కార్మికులకు తీరని లోటు అన్నారు.

ఈ కార్యక్రమంలో నున్న అప్పారావు రామినేని రాజేష్ కుమార్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, సామాజిక విశ్లేషకుడు సోమ రామ్మూర్తి, నున్న అప్పారావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్ వివిధ సంఘాల నాయకులు అయిత నగేష్, ఊరటి హంసల్ రెడ్డి, కత్తి సుధాకర్, చీర్ల రవీందర్, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, పీరయ్య, సాంబయ్య, విజయ్, మోహన్ రావు, రాజేశ్వర రావు, ఎల్లయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు





నవతెలంగాణ-ఖానాపురం

వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వ్యక్తి తీవ్ర గాయాల పాలైన సంఘటన మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై చోటుచేసు కుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పర్ష సతీష్ తన కూతురి వివాహ వేడుకల ఆహ్వాన పెళ్లి పత్రికలు బంధుమిత్రులకు పంచి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మసీదు వద్ద యూటర్న్ తీసుకోగా, నర్సంపేట నుండి మహబూబాబాద్ వైపు వెళ్తున్న కారు వేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు పైకి ఎగిరి రోడ్డు మీద పడడంతో తలతో పాటు, కాలుకు తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితిలోకి చేరుకున్నట్లు తెలిపారు. గమనించిన స్థానికులు వైద్యం కోసం నర్సంపేట ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. కూతురు వివాహ కాకముందే తండ్రికి ప్రమాదం జరగడంతో స్థానికులు విచారం వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదానికి కారణమైన కారును పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు సమాచారం.

న్యాయం చేయాలని బాధితురాలు దీక్ష



నవతెలంగాణ-ఖానాపురం

వివాహం చేసుకొని జీవితాంతం తోడుగా ఉండాల్సిన భర్త నడిరోడ్డున వదిలేసాడని, తనతోపాటు తన పిల్లలకు న్యాయం చేయాలని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట మహిళ బుధవారం దీక్ష నిర్వహించిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితురాలు అందించిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన మర్రి స్వప్న కు చెన్నారావుపేట మండలం ఎల్లయ్యగూడెం గ్రామానికి చెందిన రమేష్ తో గత పది సంవత్సరాల క్రితం వివాహం జరిగినట్లు తెలిపారు. అనంతరం ఒక పాప, బాబు జన్మించడంతో భర్త రమేష్ భార్యను పట్టించుకోకుండా నిందలు వేస్తూ, వైవాహిక జీవితంలో దూరం పెడుతున్నట్లు వెల్లడించారు. మెట్టింటి వారందరూ కలిసి కావాలనే ఉద్దేశపూర్వకంగా భర్తను తన నుండి దూరం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దల సమక్షంలో పలుసార్లు పంచాయతీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. భర్త మనసు మార్చుకోకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భర్త సహోదరుడు కానిస్టేబుల్ కావడంతో పోలీసులు సైతం తనను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా భర్త కోసం దీక్ష చేపట్టినట్లు తెలిపారు. తనకు, ఇద్దరు పిల్లలకు న్యాయం జరిగే వరకూ దీక్ష కొనసాగిస్తానని, న్యాయం చేయాలని బాధితురాలు వేడుకుంటున్నారు.

దశ తిరగని 'దిశ'



- ఆలస్యంగా హాజరైన అధికారులు
- 7 అంశాలపైనే సాగిన చర్చ
- అర్ధాంతరంగా నిష్క్రమించిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లా అభివృద్ధి సమన్వయక, పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశం పూర్తిస్థాయి ఎజెండాను చర్చించకుండానే ముగించారు. 67అంశాలతో ఎజెండాను నిర్ణయించినా, ఇందులో కేవలం 7అంశాలపైనే చర్చజరిగింది. పలువురు కీలక శాఖల అధికారులు సైతం ఆలస్యంగా రావడం గమనార్హం. బుధవారం హన్మకొండ కలెక్టరేట్‌లో ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి వుండగా, 11.45 గంటలకు ప్రారంభమైంది. అయినా పలువురు అధికారులు ఆలస్యంగా రావడం కనిపించింది. ఈ సమావేశానికి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అధ్యక్షత వహించగా మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే లు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్ నాగ రాజు, కలెక్టర్ పి. ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్వినీతానాజీవాఖడే అధికారులు పాల్గొన్నారు.

67 పథకాల్లో ఏడింటిపైనే చర్చ...

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లాస్థాయిలో లోక్‌సభ సభ్యుల అధ్యక్షతన సమీ క్షించ డానికి 'దిశ'ను ఏర్పాటు చేశారు. 67కేంద్ర పథ కాలపై చర్చించాల్సి వుండగా హన్మకొండ జిల్లా 'దిశ' సమావేశంలో 27 ప్రభుత్వ శాఖల్లో అమలవుతున్న 67 సంక్షేమ పథకాలను ఈ సమావేశంలో అమలుతీరుపై సమీక్ష జరగాల్సి వుండగా ఏడు పథకాలపై మాత్రమే సమీక్ష జరగడం గమనార్హం. విద్యవైద్యం, గ్రామీణాభివృద్ధి, ఆర్అండ్‌బీ, సంక్షేమం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని స్మార్ట్‌పథకంపై మాత్రమే చర్చ జరిగింది. గ్రామీణాభివృద్ధిశాఖలో కేంద్రం 9పథకాలను అమలు చేస్తుంది. వీటన్నింటిపై చర్చ జ రగలేదు. కేవలం ఉపాధిహామి పథకంపై మాత్రమే చర్చ జరిగింది. వ్యవసాయ శాఖలో 10 పథకాలు అ మలవుతున్నాయి. పంచాయతీరాజ్‌లో రెండు, హౌజింగ్, అర్బన్ డెవలప్‌మెంట్‌లో4, మహిళా శిశు సం క్షేమంలో 5, తాగునీరు, పారిశుధ్యంలో 3 పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. ఇందులో మెజార్టీ కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

గ్రామీణాభివృద్ధి శాఖలోనే 9పథకాలను కేంద్రం అమలు చేస్తుండగా, కేవలం ఉపాధి హామి పథకంపై మాత్రమే సమీక్ష జరిగింది. దీన్ దయాల్ అంత్యోదయ యోజన, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ్ కౌశల్యయోజన, జాతీయ సామాజిక సహాయ పథకం ఫించన్లు తదితర పథకాలనుసమీక్షించలేదు. పీఎం కేఎస్‌వై, శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్‌మిషన్, ఆర్ఎస్ఈటిఐ, సంసద్ ఆదర్శ్‌గ్రామ్ యోజన, పిఎం కృషిసించాయి యోజన వంటి పథకాలపై చర్చించిన దాఖలాలు లేవు. వ్యవసాయ శాఖలో రాష్ట్రీయ క్రిషి వికాస్‌యోజన, పంరంపరాగత్ క్రిషి వికాస్ యోజన, సాయిల్ హెల్త్ కార్డ్, పిఎం ఫసల్ భీమా యోజన, ఇ-నామ్, ఎఐఎఫ్, ఆత్మ అగ్రి క్లినిక్, ఆగ్రి బిజి నెస్‌సెంటర్ స్కీమ్, కిసాన్‌కాల్ సెంటర్‌లపై చర్చే లేదు. హౌజింగ్‌కు సంబంధించి పిఎం ఆవాస్ యోజన, అమృత్ పథకంపై కూడా చర్చ జరగకపోవడం గమనార్హం.

నివేదికలివ్వని శాఖలు

పలు ప్రభుత్వ శాఖలు 'దిశ' సమావేశానికి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలతో రూపొందించే నివేదికకు ఆయాశాఖలు నివేదికలు పంపలేదు. డెయిరీ, ఎన్పీడిసిఎల్, ఆర్అండ్‌బీ, కుడా,ఆర్‌డబ్ల్యుఎస్, చేనేత, జౌళిశాఖలు ఆయాశాఖల్లో అమలవు తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాల నివేదికలను 'దిశ'కు సమర్పించకపోవడం గమనార్హం.

ఆలస్యంగా అధికారులు..

'దిశ' సమీక్షా సమావేశానికి జిల్లాస్థాయి అధికారులు చాలాఆలస్యంగా రావడంగమనార్హం.సమా వేశం ఉదయం 11గంటలకు ప్రారంభం కావాల్సి వుండగా, 11.45 గంటలకు ప్రారంభమైంది. వరం గల్ ఎంపి డాక్టర్ కడియంకావ్య సమావేశం ప్రారంభించాక ఆర్అండ్‌బీ అధికారులు ఆలస్యంగా వచ్చారు.

అర్ధాంతరంగా నిష్క్రమించిన ఎమ్మెల్యేలు

'దిశ' సమావేశానికి హాజరైన స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్ నాగరాజులు అర్ధాంతరంగానే సమావేశం నుండి వెళ్లిపోయారు. మేయర్ సమావేశం మధ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే నాగరాజు సైతం సమావేశానికి ఆలస్యంగానే వచ్చి అర్ధాంతరంగా వెళ్లిపోవడం గమనార్హం. సమావేశం సకాలంలో ప్రారంభం కాకపోవడం, పూర్తిస్థాయి ఎజెండాపై చర్చ జరగకపోవడం, అర్ధాంతరంగా ఎమ్మెల్యేలు వెళ్లిపోవడం కేంద్ర పథకాలపై లోతైన చర్చ జరగకుండానే ముగిసింది.

లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ-వరంగల్

లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఆరుగురి వాహనదారులకు జరిమానా విధించారు. వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ కే.రామకష్ణ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ఆరుగురు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.5500ల జరిమాన విధించినారని,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 23 మందికి రూ. 31,800 లు జరిమాన విధించినారని తెలిపారు.

పలువేడుకల్లో సరదాగా గడిపిన మంత్రి సురేఖ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్, హన్మకొండ జిల్లాల్లో జరిగిన పలువేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ పాల్గొ న్నారు. దేశాయిపేట, హంటర్‌రోడ్‌తో పాటు పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ, గృహ ప్రవేశ కార్యక్ర మాల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొని, ఆహ్వానితులతో సరదాగా గడిపారు. నూతన దంపతులను ఆశీర్వదించి, వారికి నూతన వస్త్రాలను బహూకరించారు. నూతన గహ ప్రవేశం చేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. తమ ఇంటికి అతిథిగా వచ్చిన మంత్రికి ఆహ్వానితులు ఘనస్వాగతం పలికారు. మంత్రితో ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అపురూప క్షణాలను కెమెరాల్లో బంధించారు. తమ సొంతింటి ఆడబిడ్డగా భావించి పట్టుబట్టలతో మంత్రి సురే ఖను సత్కరించారు. కష్టసుఖాల్లో తమ వెంట నడిచే సురేఖ సదా తమ గుండెల్లో వుంటుం దని వారు భావోద్వేగానికి లోనయ్యారు. తనపై ఎంతో అభిమానం, ఆప్యాయత, అనురాగాలను ప్రదర్శిస్తూ, తన వెంట నడిచే వ్యక్తులు దొరకడం తన పూర్వజన్మ సుకతమని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

బియ్యం నిల్వలున్నాయని అక్రమ కేసు బనాయింపు

నవతెలంగాణ-నెక్కొండ

కుటుంబ సభ్యుల రేషన్ బియ్యం ఇంటిలో నిలువ చేసుకుంటే బియ్యం కొనుగోలు, విక్రయాలు చేస్తున్నారని అక్రమంగా కేసుబనాయించినట్లు మండలంలోని బంజరుపల్లి శివారు ధర్మతండా కు చెందిన బాధావుతు రవి ఆవేదన వ్యక్తం చేశారు. అనకొండ బుధవారం విలేకరులతో రవి మాట్లాడుతూ మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇంటిలోకి అక్రమంగా చొరబడి నా కుటుంబ సభ్యులు నా తండ్రి, తమ్ముడి, నాకు సంబంధించిన ఐదు క్వింటాళ్ల బియ్యం నిల్వలను చూసి అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిలువ చేశారని నాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు నెక్కొండ పోలీస్‌స్టేషన్‌లో అక్రమ కేసు బనాయించేందుకు ఫిర్యాదు చేశారన్నారు. నా తండ్రి ఇంటిలోని బియ్యం నాకు సంబంధం లేకున్నా నన్ను బలవంతంగా కేసులో ఇరికించేందుకు కుట్ర చేశారన్నారు. నాపై తప్పుడు ఆరోపణలు చేసి సరైన విచారణ లేకుండా నా పరువు ప్రతిష్టలకు భంగం కలిగే విధంగా నామీద తప్పుడు కేసులు బనాయించారన్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారణ చేసే క్రమంలో రేషన్ కార్డులను చూపించి సమాధానం చెప్పిన పట్టించుకోలేదన్నారు.

ఈ విషయంలో వరంగల్ పోలీస్ కమిషనర్, ఏసిపి, నెక్కొండ సిఐ, ఎస్ఐలకు టాస్క్ ఫోర్స్ పోలీసుల అక్రమ కేసుపై ఫిర్యాదు చేసినట్లు రవి చెప్పారు. విచారణ జరిపి నాకు న్యాయం చేయాలని పత్రిక ముఖంగా కోరారు.

అక్రమ ఇసుక రవాణా లారీ స్వాధీనం



నవతెలంగాణ-నెక్కొండ

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకరవాణా చేస్తున్న లారీని సీజ్ చేసినట్లు ఎస్సై మహేం దర్ తెలిపారు. నెక్కొండలో ఇసుక లారీని పట్టుకొని డ్రైవర్ గజ్జి సందీప్, లారీ యజమాని బత్తిని సునీల్‌పై కేసునమోదు చేసి లారీని సీజ్ చేసి స్వాధీన పరచుకున్నమని, ఇసుక విలువ రూ.40 వేల వరకు ఉంటుందన్నారు.

కలెక్టర్, అధికారులపై దాడి అప్రజాస్వామ్యం

నవతెలంగాణ-నెక్కొండ

యావత్తు భారతదేశంలో ఉన్నతమైన ఉద్యోగరీత్యా పదవుల్లోనున్న ఐఏఎస్, ఐపీఎస్ లపై భజనపరులుగా, బానిసలుగా మారిపోతున్న వ్యక్తులు దాడులకు పాల్పడడం అప్రజాస్వామికమని ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ప్రజల తలరాతను మార్చాలన్న, సమస్యలను తీర్చాలన్న ఒక్కఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్లకు సాధ్యమవుతుందని, రాజకీయాలకు అలవాటు పడి దిగజారుడుతనంతో దాడులకు పాల్పడడం సిగ్గుమాలిన చర్యన్నారు.

గాలానికి చిక్కిన భారీ చేప

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని చంద్రుగొండ గ్రం శివారులోని వట్టే వాగులో భారీ చేప గాలానికి చిక్కింది. ఓ వేటగాడు చేపలకోసం గాలం వేయగా సుమారు 13 కిలోలు ఉన్న వాల్గా చేపగాలానికి చిక్కింది. గాలానికి చిక్కిన చేప నాలుగు అడుగుల పొడవు ఉంది.

ప్రజలు సర్వేకు సహకరించాలి

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక , ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన వివరాలు నమోదు చేయడానికి వచ్చిన అధికారులకు ప్రజలు అందుబాటులో ఉండి సరైన సమాచారమిచ్చి సహకరించాలని మండల విద్యాశాఖాదికారి, పత్తిపాక, గుండ్రపల్లి గ్రామాల సూపర్వైజర్ రత్నమాల కోరారు. ప్రజల ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచడానికి, వారికి విద్యా, వైద్యం, ఇతర సౌకర్యాలు కల్పించడానికి వివిధ ప్రజాకార్షక పథకాలు రూపకల్పనకు ఈ సర్వే నివేదిక ఎంతో ఉపయోగకరమన్నారు. పత్తిపాక, గుండ్రపల్లి గ్రామాల్లో పర్యటించి సర్వే జరుగుతున్న తీరు పరిశీలించి ఎన్యూమరేటర్లకు సూచనలిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు శ్రీధర్ రెడ్డి, సోమవరపు యుగంధర్, ప్రసాద్ లు, గమానియల్,కార్యదర్శి చిరంజీవి, కారోబార్ వెంకన్న పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షల కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలి పారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల తో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్ట ర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సంద ర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాల న్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధి కారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెం డెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాల న్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరె వ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేద న్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్త కాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తని ఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబం ధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాల న్నారు.

పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వ హణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధి కారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూప రింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు.జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫ రెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని జిల్లా నుండి 11232 మంది గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని, అందుకు గాను జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేప ట్టనునట్లు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ లో అదనపు కలెక్టర్ స ఇంచార్జీ విజ యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ విశ్వ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో అధికారులపై దాడి బీఆర్ఎస్ పనే



నవతెలంగాణ-వర్ధన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా పనిచేస్తుంటే బీఆర్ఎస్ అధికారంలో లక్షల కోట్లు దోచుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తూ అధికారులపై దాడులు చేయిస్తుందని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నగరి ప్రీతం అన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమం నికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు బుధవారం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ నరకుడు వెంకటయ్య, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పాలకవర్గం ప్రమాణ స్వీకార అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగిరి ప్రీతం, వర్ధన్నపే ట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే హ నుమాండ్ల యశస్విని ఝాన్సీరెడ్డి, టేస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్‌రావు హాజరై పాలకవర్గంచే ప్ర మా ణ స్వీకారం చేయించారు.


అంతకుముందు కట్ర్యాల నుంచి మార్కెట్ వరకు భారీ ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగిరి ప్రీతం మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు తమ ఎమ్మెల్యేలపై ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కుట్రలు చేస్తున్నారని వీటిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కొడంగల్లో కలెక్టర్‌పై దా డి కూడా కేటీఆర్ కుట్రతోనే చేయించారన్నారు. పాలకుర్తిలో ఒక ఊసరవెల్లి వర్ధన్నపేటలో ఒక అనకొండ లను ఎమ్మెల్యే నాగరాజు యశస్విని రెడ్డి తరిమికొ ట్టారన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతుల సంక్షేమమే ముఖ్యమం త్రి రేవం త్‌రెడ్డి లక్ష్యం అన్నారు. ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ నూతన మార్కెట్ పా లకవర్గ సభ్యులు రైతుల కోసం కషి చేయాలని, ప్ర భుత్వం నుండి మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ జిల్లా అధికారి కే, సురేఖ, కార్యదర్శి శ్రీనివాస్‌రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ, పాలకుర్తి నియోజకవర్గాల, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామనాయకులు, అనుబంధ సంఘాల, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ లో బుధవారం నెక్కొండ గ్రామీణ హిత కారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,బ్రాంచి చింతనెక్కొండ గటిక మల్ల య్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు.మహాత్మా జ్యోతిరావు పూలే చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు, గ్రంథాలయ స్థాపన ఏర్పాటు చేశారు. అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.తదుపరి ఆయన మాట్లాడారు.మహాత్మా జ్యోతిరావుపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాలను సర్వజనులకు అందించి చైతన్య వంతులను చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. మనుధర్మ శాస్త్రం అనుసరించి జరుగుతున్న దురాచారాలను రూపుమాపే యత్నంగా కృషి చేయాలని,సనాతన ధర్మమని,వేదాల బోధనలను నేడు సమాజంలో రూపుమాపేందుకు కషి చేసే విధంగా పోరాటం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.

మైనారిటీ కళాశాల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మైనారిటీ కళాశాలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి టీ.రమేష్‌బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం వర్ధన్నపేట మైనారిటీ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిలోని వంటలను, నిల్వ సరుకులను పరిశీలించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడి భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ వస్కుల రాజు పాఠశాలలో ఉన్న సౌకర్యాలను, వివరించారు. వీరితో సూపరిండెంట్ విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

కేయూలో సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించా లని, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య పరిష్కరించాలని, హాస్టలు సదుపాయం కల్పించాలని సేవాలాల్‌సేన హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో జాతీయ ఎస్టీ కమిషనర్ హుస్సేన్‌నాయక్ బుధవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన హన్మకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళినాయక్,అశోక్‌నాయక్, భూక్యా రామకృష్ణనాయక్, మురావత్ నవీన్‌నాయక్, ఇస్లావత్ మోహన్‌నాయక్, ప్రవీణ్, అఖిల్‌లు పాల్గొన్నారు.

16న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు సెక్టార్‌లో నియామకాల కొరకు ఈనెల 16న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు హనుమ కొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. అపోలో ఫార్మసీ కంపెనీ హైదరాబాద్ లో పని చేసేందుకు ఫార్మసిస్ట్, అసిస్టెంట్‌ఫార్మసిస్ట్, అప్రెంటిషిప్ ఉద్యోగాల ఎంపికకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులై 18నుంచి35 ఏళ్లు గల యువతీ యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం రూ.11,600ల నుండి రూ.25వేలు, ఈపిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు ఉంటాయని పేర్కొన్నారు. అర్హత ఆసక్తి గల ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా , విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో ఈనెల 16న ఉదయం 10.30గంటలకు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. వివరాలకు78933 94393, 8247656356 నెంబర్ లలో సంప్రదించాలని సూచించారు.

సబ్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని నీరుకుళ్ల గ్రామంలోని ఇమ్యునైజేషన్ సెంటర్‌ను బుధవారం మండల వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా 0.5 పిల్లలకు టీకాలు అలాగే ఏఎన్ఎం, ఆశల పనితీరు, రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, బిపి, షుగర్ దీర్ఘకాలిక వ్యాధులకు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామంలో జ్వర సర్వే ప్రతి రోజు జరగాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ కే.జునైది, హెచ్‌వి రాజ్యలక్ష్మి, ఏఎన్ఎం మమతా , ఆశలు లావణ్య, అరుణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నామినీకి బీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-నడికూడ

మాదారం పీఏసీఎస్ కార్యాలయంలో బుధవారం సంఘ అధ్యక్షులు నల్లెల్ల లింగమూర్తి చేతుల మీదుగా నడికుడ మండలం పులిగల్ల గ్రామానికి చెందిన మహ్మద్ చోటిమాకు రూ.1 లక్ష బీమా చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి రాజేందర్, నవీన్, మహేందర్ పాల్గొన్నారు.

కాళోజీది ధిక్కార స్వరం : బీఆర్ఎస్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం కాళోజి నారాయణరావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా కవి కా ళోజి నారాయణరావు జీవిత చరిత్ర, ఆయన తెలుగు ప్రాముఖ్యతను వివరించి నతీరు అమోఘమని, ఆయన తెలుగు భాషకుఎనలేని సేవ చేశారని గుర్తుచేశారు. ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కసుమ లక్ష్మీనారాయణ, నాయకulu జోరిక రమేష్, ఉడుతల సారంగపాణి, సదాంత్, రవీందర్రావు, నార్లగిరి రమేష్, పరశురాములు,రమేష్, నయీముద్దీన్, మహమూద్, విద్యార్థి నాయకులు ప్రశాంత్, రాకేష్, వీరస్వామి, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-దామెర



రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలో వృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ఆదేశానుసారంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉచిత ఆరోగ్య శిబిరంలో 102 మందికి బీపీ, షుగర్ రక్తపరీక్షలు లాంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డాక్టర్ జె.కిషన్‌రావు, డాక్టర్ మహమ్మద్ తాహిర్ మసూద్, రెడ్‌క్రాస్ సిబ్బంది శివకుమార్, గంగాధర్, శ్రీకాంత్, నరసింహ చారి, పోషాలు, సుమంత్ గ్రామస్తులు పాల్గొన్నారు

గ్రూప్-3 పరీక్షను వాయిదా వేయాలి

నవతెలంగాణ-శాయంపేట

ఎస్సీ రిజర్వేషన్ అమలయ్యాకే ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేసి, గ్రూప్ 3 పరీక్షను నిర్వహించాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై డిసెంబర్ 21న తలపెట్టిన ధర్మ యుద్ధ మహాసభకు వేలాదిగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మకంటి సాంబయ్య, అధికారప్రతినిధి బొమ్మకంటి భద్ర య్య, ఉపాధ్యక్షులు పోషాలు, ప్రధాన కార్యదర్శి సాంబయ్య, కార్యదర్శి రవీంద ర్, కుమార స్వామి,కుమార్, సదానందం,రాజు, లింగయ్య, బాబు, చిరంజీవి పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పీడీఎఫ్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-ఆత్మకూరు



బుధవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ ఏరియాలో ఆత్మకూరు పోలీస్ ఇన్స్పెక్టర్ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా పీడీఎఫ్ బియ్యాన్ని తరలిస్తున్న అశోక్ లెల్యాండ్ వాహనాన్ని పట్టుకున్నారు. అందులో 30 క్వింటాళ్లు ఉంటాయని వాటి విలువ రూ.69వేలు అవుతుందని సీఐ సంతోష్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న పురాణం రమేష్, కర్నాకర్, సునీల్ అను వ్యక్తులను అరెస్ట్ చేసి బియ్యాన్ని , అశోక్ లేలాండ్ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కరాటే ఛాంపియన్‌షిప్‌లో ఆర్‌డీఎఫ్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పర్వతగిరి



ఈనెల 7 నుండి 10వ తేదీ మధ్య గోవాలో మపుసాలో జరిగిన ఎఫ్ఎస్‌కేఏ ప్రపంచకప్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో మండలంలోని ఆర్‌డిఎఫ్ రోళ్లకల్ హైస్కూల్ నుండి ఎ.అభినయ్, జె.వివేక్ పాల్గొని తమ ప్రతిభా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఏ.అభినయ్ అండర్-12 బాలుర విభాగంలో రెండు బంగారు పతకాలు, జె.వివేక్ అండర్-13 బాలుర విభాగంలో సిల్వర్, బ్రౌంజ్ మోడల్ సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బాషబోయిన రాములు వారిని పుష్పగుచ్ఛం అందించి సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు ఆటలు పాటలు ఇతర రంగాలలో కూడా రాణించాలని మరియు విలువలతో కూడిన సమాజాన్ని రూపొందించడం విద్యార్థులపై ఆధారపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రమేష్, పీఈటీలు సురేష్, సునీల్,ఇన్చార్జి హెచ్ఎం రమేష్, పీఎస్ ఇంచార్జ్ జె.బాలరాజ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి రిలయన్స్ ఫౌండేషన్ తోడ్పాటు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి రిలయన్స్ ఫౌండేషన్ తోడ్పాటు అం దించేందుకు కృషిచేస్తుందని ఆసంస్థ ప్రతినిధులు ప్రవీణ్, సాగర్ పటేల్, దామోదర్ యాదవ్‌లు తెలిపారు. బుధవా రం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని వారు సందర్శించారు. డీవైఎస్ఓ జి.అశోక్ కుమార్ స్టేడియంలోని క్రీడమైదానాలను, సౌకర్యాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా జెఎన్ఎస్ స్టేడియంలోని క్రీడా మైదానాలను, స్పోర్ట్స్ హాస్టల్, వసతులను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఐదు జిల్లాలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల అభివృద్ధికి చేయూతను అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. వీటికి కావలసిన వసతులు, క్రీడా మెటీరియల్, కోచ్ ల వివరాలు అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు సాట్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రవికుమార్, పవర్ లిఫ్టింగ్ కోచ్ ఎం.ప్రవీణ్ కుమార్. కబడ్డీ కోచ్ జ్యోతిశ్వర్, డీఎస్ఏ కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్య, వైద్యరంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- 'దిశ' కమిటీ చైర్మన్, ఎంపీ డాక్టర్ కడియం కావ్య



నవతెలంగాణ-సుబేదారి

విద్య వైద్య రంగాల్లో సమూల మార్పులు తీసుకువచ్చి మెరుగైన ఫలితాలు సాధించేలా అధికారులు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని దిశ కమిటీ చైర్మన్, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ సమావేశాన్ని చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చి నిధులు కేటాయించడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని వారిపై కొంత దృష్టిసారిస్తే మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రతీ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యే చూడాలని, విద్యార్థి ప్రతి రోజూ పాఠశాలక వచ్చేలా చర్యలు తీసుకోవాలని, డ్రాప్‌అవుట్స్ విద్యార్థి వివరాలు సేకరించి అవగాహన కల్పించి పిల్లల 100శాతం హాజరు ఉండేలా చూసుకోవాలని కోరారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో మంచి జీపీఏలతో 100 శాతం ఫలితాలు వచ్చేలా వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్రాల నుండి వచ్చే నిధుల కేటాయింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న అన్ని మహిళా రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్ ఛార్జెస్ ప్రకారం మెను అనుసరించి పౌష్టికాహారం, రుచికరమైన భోజనం, సమయానికి కాస్మోటిక్ చార్జీలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతిఒక్క విద్యార్థి ఆరోగ్య విషయాలంలో అవసరమైతే ప్రతి ఒక్క ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెడికల్ హెల్త్ కాంప్లు నిర్వహించి వారి ఆరోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు ఉండాలన్నారు. చుట్టూ పక్కల పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా దోమల పిచికారీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ నగరంలోని ప్రతీకాలనీలో నిత్యం పారిశుధ్య పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పటి ష్టం చేయాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని విద్యాశాఖ అధికారులతో అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ పట్టణంలోని వీధిలైట్లు , అలాగే మున్సిపల్ నల్లా నీళ్లువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా కాజీపేట బట్టుపల్లి ఓఆర్ఆర్ పరిసర ప్రాంతాలలో వీధిదీపాలు లేవని ఎన్నో దరఖాస్తులు వస్తున్నాయని వాటి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో నగర మేయర్ గుండుసుధారాని, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్వినీతానాజి వాకడే, అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి నాగపద్మజ, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన



నవతెలంగాణ-సుబేదారి

31వ డివిజన్ నందిహిల్స్‌లో రూ.56లక్షల నిధులతో అంతర్గతరోడ్ల నిర్మాణానికి బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నిర్దేశిత సమయంలో పనులను పూర్తి చేయాలనీ సంబంధి త కాంట్రాక్టర్‌న ఎమ్మెల్యే ఆదేశించారు. ఇటీవలే నందిహిల్స్ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మాట ఇచ్చిన ప్రకారం కేవలం 20రోజుల్లోనే నిధులను కేటాయించడం పట్ల స్థానిక కాలనీవాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికకార్పొరేటర్ మామిండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, కాలనీ అధ్యక్షులు రావుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, నాయకులు సుబ్బరాజు, జగన్ మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, జి.జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, మల్లయ్య, మోహన్ రావు, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మా రెడ్డి, దుర్గారావు, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేయూను సందర్శించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ పర్యటనలో భాగంగా షెడ్యూల్ ట్రైబ్ జాతీయ కమిషన్ సభ్యులు జటోతు హుస్సేన్ మొదటిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి స్వాగతం పలుకగా వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డితో కలిసి స్వాగతం పలికారు, విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బందితో సెనెట్ హాల్‌లో వారి వారి సమస్యల ను తెలుసుకున్నారు. అనంతరం కాంపస్‌లోని ఇంజనీరింగ్ కళాశాల ను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, వివిధ విభాగాల డీన్‌లు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసారు ఉద్యోగుల సంఖ్య, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు కు ఉన్న వసతులు, హాస్టల్, ల్యాబ్ ఇతర సౌకర్యాలు తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి సంఘాలతో రెగ్యులర్ గా మీటింగ్‌లు పెట్టి సమస్యలను తెలుసుకోవాలి అన్నారు. పిజిసెంటర్ ల నిర్వహణను తెలుసుకున్నారు. బోధనా ఉద్యోగుల ప్రమోషన్‌లుపై వివరాలు తెలుసుకున్నారు. ఇటీవల ప్రవేశాల్లో ప్రవేశాలు రాని వారి గురించి మాట్లాడారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నుంచి గత ఐదు సంవత్సరాలు గా వస్తున్నా నిధులు వాటి ఖర్చు వివరాలు సమర్పించామన్నారు. ఫెలోషిప్‌ల వివరాలు అడిగి తెలుసుకుని నూతన నిర్మాణాలకు ప్రతిపాదనలు కోరారు. సంబంధిత మంత్రిత్వ శాఖా ద్వారా ప్రయత్నం చేయాలన్నారు.



విశ్వవిద్యాలయ కాంపౌండ్‌వాల్ పూర్తి చేసుకొని విద్యార్థులకు కావలసిన వసతుల కల్పనపై దశా దిశ చూపారు. అనంతరం వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి శాలువా జ్ఞాపికతో కమిషన్ సభ్యులు జటోతు హుస్సేన్ డాక్టర్ పి.కళ్యాణ్‌రెడ్డిని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో డీన్‌లు, ప్రిన్సిపాల్‌లు,విభాగ అధిపతులు, అధికారులు,సహాయ రిజిస్ట్రార్‌లు తదితర అధికారులు పాల్గొన్నారు.

రిజర్వ్ ఫారెస్ట్ కానీ పట్టా భూములు దున్నేందుకు అనుమతి ఇవ్వాలి : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-సుబేదారి



పట్టాలు ఉండి రిజర్వ్ ఫారెస్ట్ కానీ పట్టా భూములను వెంటనే రైతులు దున్నుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. దేవునూరు, నారాయణగిరి, ముప్పారం, ఎర్రబెల్లి గ్రామాల రైతులకు చెందినటువంటి పట్టా భూములను ఫారెస్ట్ అధికారులు అటవీ భూములుగా పరిగణిస్తూ రైతులను పంట పొలాల్లోకి అనుమతించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామాల రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే సర్వే నిర్వహించి రైతులు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. పట్టాదారుల భూములను ఫారెస్ట్ అధికారుల రిజర్వ్ ఫారెస్ట్ కింద ఉందని సాగును అడ్డుకోవడంతో పాటు రైతులను ఇబ్బందులు గురి చేయకుండా చూడాలని అన్నారు. భారతీయ అటవీ చట్టం, 1927లోని సెక్షన్ 4 ప్రకారం భూములు నోటిఫై చేయబడలేదని నిర్ధారించే అధికారిక రికార్డుల ద్వారా ఈ ధవీకరణ విరుద్ధంగా ఉందన్నారు. పట్టేదార్ల సరైన సాగు, స్వాధీనానికి అన్యాయంగా అడ్డుతగులుతూ, అనవసర ఇబ్బందులు,బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. వెంటనే సర్వే అధికారులను నియమించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అటవీ అధికారి లావణ్య , జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గొర్రెలమేకల పెంపకందార్ల సమస్యలు పరిష్కరించాలి

జీఎంపీఎస్ జిల్లాకార్యదర్శి లింగయ్య

నవతెలంగాణ-సుబేదారి



గొర్రెలు మేకల పెంపకంధాల సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిల్లె గోపాల్ ఉడుత రవీందర్ జిల్లా నాయకులు. ఎం. రాజులు తో కలిసి ప్రభుత్వ ప్రత్యేక అధికారి సభ్య సాచి ఘోష్ ఐఏఎస్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య షెపర్డ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకందార్ల సంక్షేమానికి కావాల్సిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుంది. అవినీతి సాకుతో రెండో విడుత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత డి.డి.లు వాపస్ ఇచ్చింది. దీంతో గొల్లకురుమలు ఆర్థికంగా నష్టపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రమాదాలలో ప్రతీరోజు వందలాది గొర్రెలు మత్యువాతపడుతున్నాయి. ఎలాంటి నష్టపరిహారం అందటంలేదని అన్నారు. మేత వనరులు తగ్గిపోతున్నాయని శాఖలోని పశువైద్యాధికారులు, సిబ్బంది ఖాళీలను సకాలంలో భర్తీచేయడంలేదని అన్నారు. పశువైద్యుల పని వేళలు కూడా గొర్రెల పెంపకందార్లకు ఉ పయోగకరంగా లేవని, రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నట్టల నివారణ మందులు ఇవ్వడంలేదన్నారు.

పశు వైద్యశాలల్లో మందులు లేవని డాక్టర్లు చెబుతున్నారని దీంతో జీవాలకు కనీస వైద్యం అందటం లేదని,గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.

చిన్నారులకు మంత్రి బాలల దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ పండిత్ జవహర్లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలే ఈ దేశ భవిష్యత్తు అని గట్టిగా నమ్మిన వ్యక్తి జవహర్ లాల్ నెహ్రూ అని మంత్రి అన్నారు. పిల్లలకు సరైన విద్య, శిక్షణ, సంరక్షణ వుంటే వారు దేశానికి మూలస్తంభాలుగా నిలుస్తారని భావించి ఆ దిశగా కార్యాచరణను అమలుచేసిన దార్శనికుడు నెహ్రూఅని మంత్రి తెలిపారు. పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి నెహ్రూ మదిలో మెదిలిన ఆలోచనలే దేశగతిని మార్చే విద్యా సంస్థలుగా నేడు సేవలందిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రప్రథమ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ నాయత్వంలో పడిన తొలి అడుగులే నేడు మన దేశాన్ని ప్రపంచంలోనే ఉత్కృష్ట దేశంగా నిలిపాయమని మంత్రి అన్నారు. పొరుగు దేశాలతో నెహ్రూ ఆచరించిన వ్యూహాత్మక, స్నేహ పూర్వక విదేశాంగ విధానమే తర్వాతి పాలకులకు మార్గనిర్దేశనం చేస్తున్నదని తెలిపారు.

మంత్రి సురేఖను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి బుధవారం అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హనుమకొండలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల నవంబర్ 15న కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకొని పాలకుర్తి సోమేశ్వర ఆలయంలో కార్తీక దీపోత్సవ వేడుకలకు హాజరుకావాలని మంత్రిని కోరారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మంత్రితో చర్చించగా పాలకుర్తి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ముదిరాజు కులస్తుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం, అమ్మవారి కళ్యాణం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి కళ్యాణ మహోత్సవం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజు కులస్తుల పెద్దలు ఎమ్మెల్యే ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసి వైస్‌చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, పెద్దమ్మ నర్సింహరాములు, 66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్,మండల మహిళాఅధ్యక్షురాలు జోరుక,పూల,స్వాతి, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, గొర్రె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వైతాళికుడు కాళోజీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ వైతాళికుడు ప్రజాకవి కాళోజి అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి రజినీకుమార్ అన్నారు. బుధవారం 1వ డివిజన్‌లోని ఎర్రగట్టు జంక్షన్ వద్ద ప్రజాకవి కాళోజి నారాయణరావు 22వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి , 66 వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, పాక్స్ వైస్‌చైర్మన్ పాడి మల్లారెడ్డి, తొట నాగరాజు, మూల దేవేందర్, నలిగేటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

16న కిట్స్‌లో గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఈనెల 16న కిట్స్‌లో 41వ వార్షిక గ్రాడ్యుయేషన్ డే ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి తెలిపారు. ఈమేరకు వార్షి కోత్సవ ఆహ్వాన పత్రాన్ని కిట్స్ క్యాంపస్‌లోని కమిటీ హాల్‌లో ఆవిష్కరించారు. ఎడవ అటానమస్ బ్యాచ్ (2020-24) విద్యార్థుల కోసం జరుపుతున్నట్లు, ఈ కార్యక్రమాన్ని క్యాంపస్‌లోని ప్లే ఫీల్డ్స్‌లో ఘనంగా నిర్వహిస్తామన్నారు.

విల్లాస్ నిర్మాణ పనులకు ఎంపీ భూమి పూజ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట, రాంపూర్ లో నూతనంగా నిర్మించబోతున్న జిఎంఆర్ ముకుంద గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్ నిర్మాణ పనులకు బుధవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియంకావ్య, డాక్టర్ నజీర్ దంపతులు జ్యోతి వెలిగించి భూమి పూజచేశారు. అనంతరం ముకుంద గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

- సీజీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలచారి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



విద్యుత్ వినియోగదారుల సమస్యలను అధికారులు సత్వరంగా పరిష్కరించాలని టీజీ ఎన్పీడీసీఎల్ సీజీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలచారి సూచించారు. బుధవారం ఎల్కతుర్తి సబ్‌స్టేషన్లో సీజీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో వినియోగదారుల సమస్యలపై సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ వినియోగదారులు తమకు జరుగుతున్న అసౌకర్యాలపై సీజీఆర్ఎఫ్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. 13రకాల సేవలను తమ ద్వారా అందిస్తున్నామని, వినియోగదారులు తమ ఫిర్యాదులను తమకు నేరుగాగానీ, మొబైల్ నంబర్లు 9440 811299, 8333923840, 9491307004 ద్వారా గానీ ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యుత్‌మీటర్లలో, బిల్లులో లోపాలు సరిచేయుట, లోవోల్టేజీ, క్యాటగిరి మార్పిడిలు, కొత్త సర్వీసులు తదితర అంశాలపై ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ టెక్నికల్ మెంబర్ కె.రమేష్, ఫైనాన్స్ జనరల్ మేనేజర్ ఆర్.చరణ్ దాస్, ఏఈలు, లైన్మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-హసన్‌పర్తి



అక్రమంగా రేషన్ బియ్యాన్ని డీసీఎంలో తరలిస్తుండగా బుధవారం హసన్‌పర్తి పోలీసులు పట్టుకున్నారు. సబ్ ఇన్స్‌పెక్టర్ సిద్దయ్య తన సిబ్బందితో హసన్‌పర్తి మండల కేంద్రంలోని చిన్నంగి చెరువు కట్టమీద పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానస్పదంగా వెళుతున్న వ్యాన్ ను తనిఖీ చేశారు. ఆ డీసీఎంలో పైన తాలు వడ్లు,లోపల రేష న్ బియ్యాన్ని కనుగొన్నారు. అనుమానం రాకుండా పైనవడ్లు లోపల రేషన్ బియ్యాన్ని తీసుకెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. డీసీఎం డ్రైవర్ గద్దల రవి వర్మను పోలీసులు విచారించారు.చింతగట్టులో కొనుగోలు చేసిన రేషన్‌బియ్యాన్ని జంగిలి సుధాకర్, చిత్తారి కోటిలింగంలు ఈ డీసీఎంలో తరలిస్తున్నట్టు తెలిసిందని పోలీసులు తెలిపారు. 16టన్నుల బరువుగల రేషన్ బియ్యాన్ని 32ప్లాస్టిక్ సంచుల్లో తరలిస్తున్నారని సిఐ చేరాలు తెలిపారు. వీటి విలువ రూ.4 లక్షల48 వేల ఉంటుందని పేర్కొన్నారు డ్రైవర్ గద్దల రవివర్మను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. తరలింపు కారకులైన జంగిళి సుధాకర్, చిత్తారి కోటిలింగంలు పరారీలో ఉన్నారని, వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీరంగనాయకుల స్వామి గుట్ట ప్రాం గణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి వల్లందాస్ ఎల్లయ్యలచ్చమ్మ కుమారుడు వల్లందాస్ యాకయ్య-సంతోషలు రూ.10,116లు ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమడగాని రాజు, నాయకులు పాల్గొన్నారు.

117 కిలోల ఎండు గంజాయి ధ్వంసం

వర్ధన్నపేట : వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గత కొనేళ్లుగా పట్టుబడి ఉన్న గంజాయిని వరంగల్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ సమక్షంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆదేశాల ప్రకారం నాలుగు కేసుల్లో పట్టుబడిన 117 కిలోల ఎండు గంజాయిని ధ్వంసం చేశారు. కాజీపేట మండలం అమ్మవారిపేట గ్రామ శివారులోని మెడ్ క్లీన్ సర్వీసెస్ లో కాల్ చేసినట్లు వర్ధన్నపేట సీఐ స్వరూప తెలిపారు.

కాళేశ్వరంలో గోదావరి నదికి హారతి

వతెలంగాణ మహదేవపూర్



కార్తీక మాసం సందర్భంగా పంచరత్నాలలో భాగంగా రెండో రోజు బుధవారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానం ప్రధాన రాజ గోపురం నుండి మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు బయలుదేరి ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండి తులు, అర్చకులు గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం గ్రామస్తులు, వెంకట అన్నమాచార్య, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో ఆకాశదీపం వెలిగించి అభిషేక మండపం వద్ద సామూహిక సహస్ర దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా అందజేశారు. పాల్గొన్న మహిళ భక్తులందరికీ దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు ప్రసాదంగా దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చక స్వాములు అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్‌రెడ్డి, గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ గోవిందనాయక్ ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో బీఆర్ఎస్ కార్యకర్తలుఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని,మండలంలో పార్టీ క్యాడర్ మాత్రం బలంగా ఉందని ఇప్పటికిప్పుడు ఎలక్షన్ వచ్చిన ములుగు గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి రమేష్ గొందరపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు పూర్ణచందర్, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు బూరెటి మధు, మండల అధికార ప్రతినిధి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, ములుగు జిల్లా సీనియర్ నాయకుడు ఎం సాంబయ్య, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ వెలిశాల స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

సర్వే అధికారులకు సహకరించాలి

భూపాలపల్లి ఎంపీడీవో మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రతి కుటుంబం సర్వే అధికారులకు సహకరించి పూర్తి సమాచారాన్ని అందించాలని భూపాలపల్లి ఎంపీడీవో మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్ సూచించారు. బుధవారం ఆయన 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లా డుతూ భూపాలపల్లి మండలంలో 24గ్రామ పంచాయతీలలో మొత్తం 12,178 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 91 మంది ఎన్యూమరేటర్లు, 10మంది సూపర్ వైజర్లను నియమించామని తెలిపారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించామని తెలిపారు. మంగళవారం నాటికి 3,436 కుటుంబాలను సర్వే చేసినట్టు తెలిపారు. సర్వే వివరాలను ఏరోజు కారోజు డేటా ఎంట్రీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ప్రక్రియతో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, సమాచారంలో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. ప్రధానంగా సర్వేలో ఎలాంటి అపోహలకు గురికావద్దని ప్రజలకు సూచించారు. సర్వే అంతా గోప్యంగా ఉంటుందని, సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు.





రేపు కోటగుళ్లలో కార్తీక దీపోత్సవం

పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ శుద్ధి
11వేల ప్రమిదలతో దీపోత్సవం
భారీ ఏర్పాట్లు చేస్తున్న పరిరక్షణ కమిటీ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం కార్తీక దీపోత్సవ కార్యక్రమం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గత 11ఏండ్లుగా ఈ కార్యక్రమం కొనసాగుతుండగా 15వ తేదీ శుక్రవారం సాయంత్రం 6గంటలకు ఆలయ ప్రాంగణంలో 11వేల మట్టి ప్రమిదలతో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం గర్భాలయ ప్రాంగణాన్ని నీటితో శుద్ధి చేసిన అనంతరం ప్రమిదలను ఆలయంలోకి తరలించారు. 11వేల దీపాలను సుమారు రెండు క్వింటాళ్ల నూనెతో దీపోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.



పాఠశాలకు టీవీ, కుర్చీల బహూకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు టీవీ, కుర్చీలు అందజేశారు. బుధవారం పాఠశాల ప్రాధానోపాధ్యాయులు బి.సదానందం అధ్యక్షతన పూర్వ విద్యార్థులు బాలసంకుల ఉదయభాస్కర్, సార్ల రాజయ్య, మల్క జగన్మోహన్‌రావు,డమల్క రవీంద్రమోహన్‌రావు, పల్లెర్ల లక్ష్మీనారాయణ కలిసి టీవీ, కుర్చీలను బహూకరించారు.కొంతమంది పూర్వ విద్యార్థులు రవిందర్,సమ్మయ్య పాఠశాల అవసరం నిమిత్తం 8కుర్చీలను అందజేసినట్లుగా ప్రాధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి.లక్ష్మణ్‌బాబు, తాడిచర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సీహెచ్ తిరుపతి, రామారావు, ప్రధానోపాధ్యాయులు బి.పద్మ ఉపాధ్యాయురాలు బి.కవిత, అరుణ్ కుమార్,సురేష్, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ


నవతెలంగాణ-భూపాలపల్లి

మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నోడల్ అధికారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 15వరకు చివరి తేదీ మాత్రమే ఉన్నదని తెలిపారు. దేశ వ్యాప్తంగా 745 జిల్లాలు మరియు 25 సెక్టార్లలో 1.25 లక్షల కంటే ఎక్కువ ఇంటర్న్ షిప్‌కు అవకాశం కల్పించబడుతుందని ఆయన తెలిపారు. యువత తమ సొంత రాష్ట్రంలో కానీ లేదా ఏ ఇతర రాష్ట్రంలోనైనా 5 ఇంటర్న్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు 1800 116 090టోల్ ఫ్రీ నంబర్ pminternship.mca.gov.in ఆన్లైన్‌లో దరఖాస్తులు చేయుటకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాకు 23ఇంటర్న్ షిప్ కేటా యించారని తెలిపారు. వయస్సు 21-24 మధ్య వయసు కలిగి ఉండాలని, 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి 13, డిప్లొమో చేసిన వారికి 2, ఐటీఐ చేసిన 8 మందికి అవకాశం ఉందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయలు ఉపకార వేతనం ఉంటుందని తెలిపారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన 'గూడాల'

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను బుధవారం స్థానిక తాజా మాజీ జెడ్పీ టీసీ, ప్రజా సేవకుడు గూడాల అరుణ-శ్రీనివాస్ దంప తులు సంద ర్శించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తయితే మూడు మండలాల్లోని సుమారు 40000ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఈ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.



బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్

రూ. లక్షా25వేల సాయం అందజేత
ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే సత్తన్న హామీ

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రె రమేష్-కవిత కూతురు మహాలక్ష్మి లివర్ సంబంధిత వ్యాధితో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులతో తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని ఆసుపత్రికి వెళ్లి, మహాలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులకు సూచించారు. అనంతరం టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలంతా కలిసి చందాలు వేసుకుని రూ.50వేలు, ఎమ్మెల్యే రూ.75000 కలిపి మొత్తం రూ.లక్షా25వేలు మహాలక్ష్మి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాలక్ష్మికి ఇప్పటి వరకు అయిన ఖర్చుల బిల్లులు సేకరించాలని, వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి, సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సత్యనారాయణరావు, మండల అధ్యక్షుడికి, నాయకులకి కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య, కోశాధికారి శాస్త్రాల కిరణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,బండ రఘోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



రహదారి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రహదారి ప్రమాదాలు నివారణ చర్యలపై పోలీస్, ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు, పీఆర్, రవాణా, వైద్య, మున్సిపల్, ఆర్టీసీ, సింగరేణి తదితర అధికారులతో జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2022 నుండి 2024 వరకు జరిగిన రహదారి ప్రమాదాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న 14ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్స్ గుర్తించామని తెలిపారు. గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు నివారణకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించి తగురక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాదాలకు గురయ్యే ప్రధాన ప్రాంతాలైన స్కూల్ జోన్లు, రహదారి మలుపులు, జనసంచార రద్దీ ప్రాంతాల్లో రహదారి భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. వాహనాలు మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నిరంతరం తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. సింగరేణి, కెటిపిపి, ఇసుక రవాణా చేసే వాహనాలు అధికతోడు, వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలను కాపాడటం మన బాధ్యతని, రోడ్డు భద్రత, నిబంధనలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించొచ్చని ఆయన పేర్కొన్నారు. రహదారుల ప్రక్కన పెరిగిన చెట్లు కొమ్మలు వల్ల రహదారి కనిపించక ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని,వాటిని తొలగించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అత్యవసర సేవల ఫోన్ నంబర్లుకు కాల్ చేసే విధంగా 108, 100 నంబర్లు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు నియంత్రణ చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అనంతర ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో కాటారం భూపాలపల్లి డివిజన్లలో ఇప్పటి వరకు 17మందికి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో శిక్షలు.పడినట్లు తెలిపారు. వాహనాలు వేగ నియంత్రణకు జిల్లా సరిహద్దుల్లో స్పీడ్ గన్స్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2022 నుండి 2024 వరకు 723 రహదారి ప్రమాదాలు జరిగాయని వాటిలో 234 మంది ప్రాణాలు కోల్పోయారని, కొంతమందికి గాయాలైనట్లు తెలిపారు. తప్పుడు నంబర్లు వినియోగించే వాహనాలను, నంబర్లు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గుంతలు గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. రహదారుల. మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి ఈఈ వెంకటేశ్వర్లు, జాతీయ రహదారుల ఈ ఈ మనోహర్, ఆర్టీఓ సంధాని, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలి

జిల్లా ఎస్పీ శబరీష్‌కు వినతిత్రం

నవతెలంగాణ-ములుగు



జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా ఎస్పీ శబరీష్‌ను బుధవారం బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, మాజీ ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య యాదవ్, ఆరెందుల కుమారస్వామి కలిసి ఎస్పీ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించేలా చొరవ చూపాలని కోరారు. మితిమీరిన వేగంతో ఇసుక లారీలు, ఇతర వాహనాలు రావడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, తక్షణమే వాటిని నివారించేలా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర, గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇసుక లారీలను నియంత్రించేలా సమయపాలన పాటించేలా చొరవ చూపాలని ఎస్పీని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ కచ్చితంగా అధికారులతో చర్చించి త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలి

తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అజయ్‌కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట



వైద్య ఆరోగ్యశాఖలోని ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని రోగుల పట్ల ఆప్యాయత పలకరింపు ఉండాలని ములుగు జిల్లా స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పసర, గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డాక్టర్ అజయ్ కుమార్ ఆకస్మిక తనకి చేశారు. వీరితో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు పిల్లల ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ పాల్గొన్నారు.గోవిందరావుపేట, పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగుల ఆరోగ్య పరిస్థితులను, వారికి అందుతున్న ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని ఆప్యాయతతో రోగులను పలకరించి వైద్య సేవలు చేయాలని ప్రసవాల సంఖ్యను పెంచాలని తెలిపారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ రూమ్, మందుల స్టోరేజ్ రూములను ఇన్ పేషెంట్ వార్డులను సందర్శించి, అత్యవసర మందుల వివరాలు చికిత్సకు వచ్చే రోగుల పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలలో కేడర్ స్ట్రెంత్, మౌలిక సదుపాయాల స్థితిగతులను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశించిన కాలంలో 100శాతం పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ సూపరిండెంట్ జితేందర్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు.చంద్రకాంత్, డాక్టర్. మధు, డెమో సంపత్ ఫార్మసిస్టులు స్టాఫ్ నర్సు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్షుద్ర పూజలు నమ్మొద్దు : డీఎస్పీ

నవతెలంగాణ-మహదేవపూర్

క్షుద్ర పూజలు, మూఢనమ్మకాలను నమ్మొద్దని కాటారం సబ్-డివిజన్‌లోని గ్రామాల ప్రజలకు కాటారం డీఎస్పి రామ్మోహన్‌రెడ్డి సూచించారు. గతకొంత కాలంగా కాటారం సబ్ డివిజన్‌లోని కొన్ని గ్రామాల్లో మూడురోడ్ల కూడళ్లలో రాత్రి సమయాల్లో ముగ్గులువేసి పసుపు, కుంకుమలు కలిపిన అన్నం ముద్దలు, నల్లకోడి, ఏదుకోడి, కోడిగుడ్లు, నిమ్మకాయలు, వండిన మాంసం, లాంటి వస్తువులను పెడుతూ అమాయక ప్రజలను భయందోలనలకు గురిచేస్తున్నారని, అలాంటి వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనారోగ్యంతో ఉన్న ప్రజలను మోస పూరిత మాటలతో నమ్మించి, వారికి క్షుద్ర పూజలు చేసి వారి అనారో గ్యాన్ని గాని, ఆర్థిక, మానసిక బాధలను దురం చేస్తామని అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పుతూ, సులభంగా డబ్బులు సంపాదించే ఆలోచనతో కొందరు వ్యక్తులు గ్రామాల్లో క్షుద్రపుజలు చేస్తున్నట్టుగా అక్రమ జీవనోపాధిని ఎంచుకొని వారి పబ్బం గడుపుకుంటూ గ్రామాల్లోని అమాయక ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ వేధిస్తున్నారని సమాచారం ఉందని, అలాంటి వ్యకులను నమ్మి వారి మాయ మాటలకూ మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఇటీవల మహదేవపూర్ మండ లంలో జరిగిన రెండు క్షుద్రపూజలకు సంబం ధించిన సంఘటనల్లో నిందితులపై కేసులు నమోదుచేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు.





వైద్య సేవల్లో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాలరావు

నవతెలంగాణ-ములుగు

వైద్యులు, సిబ్బంది సహకారంతో వైద్య సేవలలో రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాలరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ గదిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాల్‌రావు బుదవారం విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ములుగు జిల్లాలో నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్య అధికారులు, పల్లె దావఖాన డాక్టర్లు, ఆర్బిఎస్కే ప్రోగ్రాం డాక్టర్లు ,సూపర్వైజర్లు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది సహకారంతో జిల్లాను రాష్ట్రంలో వైద్య సేవలలో ప్రథమ భాగంలో ఉంచుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పాత్రికేయులు, ఇంచార్జ్ మాస మీడియా ఆఫీసర్ సంపత్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-ములుగు

మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబ సభ్యులను బుధవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా పరామర్శించి ఆర్థికసాయంతో పాటు బియ్యం పంపిణీ చేశారు. కర్ని రాము కుటుంబాన్ని పరామర్శించి 50కేజీల బియ్యం, ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. రాయిశెట్టి భిక్షపతి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50కేజీల బియ్యం సాయం చేశారు. మండల కేంద్రానికి చెందిన అరిగెల ఎల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం సాయం చేశారు.ఈ కార్యక్రమాల్లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్‌కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు జగన్నాథం, మంత్రి పిఆర్ఓ బొమ్మకంటి రమేష్, జిల్లా నాయకుడు లక్కీ, రామకృష్ణ గ్రామ యూత్ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరుపయోగంగా మారిన అంబేద్కర్ భవనం

పట్టించుకోని అధికారులు
కేవీపీఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణంలోని నిరుపయోగంగా అంబేద్కర్ భవనం మారిందని దాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని కేవీపీఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్ అన్నారు. ములుగు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ కమ్యూనిటీ భవనము (అంబేద్కర్ భవనం)ను కెవిపిఎస్ మండల కమిటీ ప్రతినిధి బృందం బుదవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి జన్ను దేవేందర్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న అంబేద్కర్ భవనం నిరుపయోగంగా మారిందని, భవన ఆవరణంలో పిచ్చి చెట్లు చెత్త పెరిగిందని, అధికారులు పట్టించుకోకపోవడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతుందని అన్నారు. మండల కేంద్రంలో ప్రజా సంఘాలు ప్రజా సమస్యలపైన సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలంటే ఇబ్బందికరంగా ఉందని, వెంటనే అధికారులు స్పందించి భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు రేణిగుంట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులందరికీ అపార్ ఐడి జనరేట్ చేయించాలి

సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజు

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి అపార్ ఐడీలు జనరేట్ చేయించాలని సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ హర్షం రాజు తెలిపారు. మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం ఎంఈఓ కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజు పాల్గొని ప్రధాన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అపార్ ఐడి, యు డ్రెస్, ఆధార్ లేని విద్యార్థుల వివరాలను సేకరించి అప్డేట్ చేయాలన్నారు. విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తున్న అపార్ ఐడిని తప్పనిసరిగా నమోదు చేయించాలన్నారు. విద్యార్థుల బయోడేటాను పూర్తిగా పరిశీలించాకే తల్లిదండ్రుల అనుమతి తీసుకోవాలన్నారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఎన్ఎఎస్ పరీక్షకు సంబంధించిన విషయాలను ప్రధానోపాధ్యాయులకు వివరించారు. విద్యార్థులు పరీక్షలో విజయం సాధించడానికి ఉపాధ్యాయులకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు సతీష్ కుమార్ సిఆర్పిలు ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, కో ఐఆర్‌పిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం నవంబర్ 14, 2024 www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు
ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-కొడకండ్ల
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం మార్కండేయ భవనంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెందాలంటే గ్రామాలలో కార్యకర్తలే పట్టుకొమ్మలని, ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాలను ఎండగట్టాలంటే గ్రామాలలో సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు నిబద్ధతతో పనిచేసి ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారాలను ఎండగట్టాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొత్త,పాత తేడా లేకుండా నియోజకవర్గంలో మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ఆలస్యమైనా మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు మండల స్థాయి, జిల్లా స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన 8వ మండల మహాసభ
మహాసభలో 13 తీర్మానాలు
మండల కార్యదర్శిగా మునిగెల రమేష్ రెండోసారి ఎన్నిక



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
మండలంలోని రంగరాయిగూడెంలో నిర్వహించిన సీపీఐ(ఎం) 8వ మహాసభలు విజయవంతంగా జరిగాయి. ఈసందర్భంగా మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ మహాసభ జయప్రదానికి సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న మూడేండ్ల కాలానికి చేపట్టిన ప్రణాళికలు ఎలా అమలు చేయాలో వివరించారు. కాగా ఈమహాసభలో 13 తీర్మానాలు ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు.

రెండోసారి మండల కార్యదర్శిగా రమేష్ ఏకగ్రీవం
సీపీఐ(ఎం) స్టేషన్ ఘన్‌పూర్ మండల కార్యదర్శిగా రెండోసారి మునిగెల రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా కొడెపాక యాకయ్య, గట్ల మల్లారెడ్డి, సిద్దుల సుదర్శన్, కుర్ర ఉప్పలయ్య, కత్తుల రాజు, చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, తొడెంగల ఐలయ్య, మునిగే నర్సింహులు, యార మోహన్, పొలాసు పరమేశ్, సముద్రాల కత్తుల రాజు, ఇద్దరు మహిళా కో-ఆప్షన్‌లను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు రమేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భాస్కర్, శివునిపల్లి శాఖా కార్యదర్శి భూశెట్టి రాంబాబు పాల్గొన్నారు.

ప్రవేశపెట్టిన 13 తీర్మానాలు ఇవే..
ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఏషరతులు లేకుండా పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలి. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి. ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. పట్టణ కేంద్రంతో పాటు మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ మౌళికమైన సమస్యలను తీర్చాలి. దేవాదుల ద్వారా సాగునీరు అందని గ్రామాలకు కాలువలు తవ్వి వెంటనే సాగునీరు అందించాలి. తక్షణమే డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మించాలి ప్రభుత్వ ఆస్పత్రి విస్తరణకు త్వరగా పనులు చేపట్టాలి. భూమిలేని దళితులకు మూడు ఎకరాల భూమిని ఇవ్వాలి. రేషన్ కార్డు లేని పేదలకు వెంటనే రేషన్ కార్డులు అందించాలి.మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి.పట్టణ కేంద్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని తదితర తీర్మానాలు మహాసభలో చేయడం జరిగిందని తెలిపారు.

కల్యాణమహోత్సవానికి ఎంపీ ఎమ్మెల్యేలకు ఆహ్వానం..
జీడికల్ బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-లింగాలఘనపురం
హన్మకొండ జిల్లా కేంద్రంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలను శ్రీవీరాచల జీడికంటి శ్రీరామచంద్ర స్వామి ఆలయ ఈఓ చిందం వంశీ, ఆలయ సిబ్బంది , అర్చకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 14 నుండి జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా 20వ తేదీన జరిగే కల్యాణమహోత్సవానికి పట్టు వస్త్రాలను సమర్పించాలని, వేద మంత్రాల మధ్య వారికి ఆహ్వానం పత్రిక అందించి అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ , ఆలయ చైర్మన్ ఎలే నరసింహులు మూర్తి, రాష్ట్ర యువజన నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, ధర్మకర్తలు బస్వగాని నరేష్, మంద శ్రీధర్‌రెడ్డి, పసునూరి ఉపేందర్, ఊడ్గుల వెంకన్న, కడకంచి నర్సింహులు, పిట్టల రాజు , యువజన నాయకులు చిటకోరు సంపత్, కొత్తకొండ గంగాధర్, జాన్సీన్ తదితరులు ఉన్నారు.

త్యాగానికి ప్రతీక రక్తదానం
లయన్ కన్న పరుశరాములు
లయన్స్ క్లబ్ మిలీనియం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-జనగామ
ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునే ప్రక్రియ రక్తదానం చేయడం త్యాగానికి ప్రతీక అని రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా కార్యదర్శి, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు గాదె నర్సింహులు అధ్యక్షతన బుదవారం జరిగిన వివిధ సేవా కార్యక్రమాలలో కన్నా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే రోజు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా గుర్తింపు పొంది సన్మానం పొందిన పారిశుధ్య కార్మికులు అదృష్టవంతులన్నారు. ఈ రోజు క్లబ్ పూర్వ అధ్యక్షుడు లయన్ కామిని శ్రీనివాస్ బాబు పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి బ్లడ్ బ్యాంకులో స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించిన శ్రీనివాస్‌బాబును అభినందించారు. వీరి స్ఫూర్తి తో క్లబ్ కార్యదర్శి వి.వేణుగోపాల్‌రెడ్డి, సభ్యులు కాముని ప్రసాద్‌తో పాటు 11 మంది యువకులు రక్తదానం చేశారు. రక్తనిధి వైద్యాధికారి డాక్టర్ పి.కరుణాకర్ రాజు దాతలను అభినందించారు. స్థానిక రైల్వేస్టేషన్ కూడలి వద్ద 45 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించి అవసారార్థులకు తగిన సూచనలు చేశారు. స్థానిక సంజీవిని ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనగామ మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది ఎం.రవి, కె.ప్రభాకర్, శివ సాయి, బి.ఎల్లమ్మ, ఎ.పోశమ్మలను జ్ఞాపికలు బహుకరించి సన్మానించారు. పూర్వ గవర్నర్ లయన్ కన్నా పరశురాములుతో పాటు పూర్వ రీజియన్ చైర్మన్‌లు ఎ.నర్సిరెడ్డి, శ్రీరాం శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు గాదె నర్సింహులు, కార్యదర్శి వి.వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారి బాండ భిక్షపతి వారి టీం సభ్యులను అభినందించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ గౌతంరెడ్డి, వేముల్ల నర్సింహారెడ్డి, దాసరి సుమన్, కామిని శ్రీనివాస్ బాబు, కాముని భరత్, కామిని రింక్కు , చరణ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-జనగామ
జనగామ పట్టణంలో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పట్టణం కమిటీ సభ్యులు చిలుకమారి మణిరత్నం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా విద్యాధికారి రాముకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల వద్ద ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేసి ఫీజుల నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు చెల్లించలేక విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధిక ఫీజులు వసూలు చేసే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సభ్యులు భరత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా




నవతెలంగాణ-జనగామ
పత్తి కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జనగామ మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామ పరిధిలో గల శ్రీవేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్‌ని కలెక్టర్ పర్యవేక్షించారు. సంబంధిత కాటన్ ఇండస్ట్రీ నిర్వాహకులను ఇప్పటి వరకు రైతుల వద్ద ఎంత కాటన్ కొనుగోలు చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మద్దతు ధరకు తక్కువగా కొనుగోలు చేయవద్దన్నారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కోసం సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులు పత్తిని అమ్మాలన్నారు. వ్యాపారస్తులు రైతులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా పత్తి తేమ శాతం, నాణ్యతను పాటించాలని, రైతులు, పత్తి కొనుగోళ్ళ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. అలాగే రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ తనిఖీ చేస్తూ, రైతులు ఎక్కువ రోజుల వరకు వేచి చూడకుండా తేమ శాతం రాగానే కొనుగోలు చేసి కాంటా పూర్తి చేయాలన్నారు. కాంటా వేసిన ధాన్యాన్ని మిల్లుకు వెంటనే తరలించాలని సిబ్బందికి సూచించారు. తేమ శాతానికి అనుగుణంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా విస్తృత స్థాయిలో వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఏవో రామారావునాయక్, డీఎంవో నరేందర్, తహసిల్దార్ ప్రకాష్‌రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళకే ఐలమ్మ మార్కెట్ పీఠం..
ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మంజులనాయక్ నియామకం
కష్టపడిన కార్యకర్తలకే పట్టం..
యువతను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి
తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మార్కెట్ పీఠం ఎట్టకేలకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి ల సహకారంతో గిరిజన మహిళకే దక్కింది. గత ఏడాదిన్నర కాలంగా ఖాళీగా ఉన్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎంపిక ఎట్టకేలకు జరిగింది. ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా మండలంలోని పెద్దతండ(కె) గ్రామానికి చెందిన లావుడియా మంజుల భాస్కర్‌ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పదేళ్ల బీఆర్ఎస్ రాజ్యాధికారంలో నిర్బంధాన్ని ఎదిరిస్తూ 2019 ఎంపీటీసీ ఎన్నికల్లో మండలంలోని కొండాపురం కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన మంజుల స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయ్యారు. ఓటమిని చవిచూసినప్పటికీ మొక్కవోని ధైర్యంతో పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నారు. 2013 నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల పాత్ర పోషిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ గుర్తింపు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే పార్టీ సభల్లో ప్రకటిస్తుండడం మంజుల నియామకానికి నిదర్శనం. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడిన సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ నిజాం నవాబుల ఆగడాలను ఎదిరిస్తూ విసునూర్ దేశ్ముఖ్ దౌర్జన్యాలను ఎదిరిస్తూ ప్రజలను చైతన్యం చేసింది. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పాలకుర్తిలో ఏర్పాటు చేసిన మార్కెట్‌కు చాకలి ఐలమ్మ పేరును నామకరణం చేశారు. ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని మార్కెట్‌కు వీరనారి ఐలమ్మ పేరు పెట్టడం, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మహిళలనే కేటాయించాలనే కృత నిశ్చయంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు యువతను ప్రోత్సహించాలనే ధృఢ సంకల్పంతో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మంజులను నియమించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. లావుడియా భాస్కర్‌నాయక్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీ సెల్ మండల అధ్యక్షునిగా పనిచేస్తూ గిరిజనుల్లో చైతన్య స్ఫూర్తిని నింపడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించడంలో గిరిజన తండాలను సమాయత్తం చేశాడు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం మంజుల భాస్కర్‌లు కష్టపడడంతో మంజులకు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవి వరించింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇచ్చేందుకు ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిలు గ్రామస్థాయిలో కసరత్తును ముమ్మరం చేస్తున్నారు. నామినేటెడ్ పదవులతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతను ప్రోత్సహించి 2028 అసెంబ్లీ ఎన్నికల వరకు పాలకుర్తి నియోజకవర్గంలో మరో మారు విజయఢంకా మోగించేందుకు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిలు ప్రణాళికను రూపొందిస్తున్నారు. యువతకు ఆదర్శంగా నిలిచిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి యువతను ప్రోత్సహించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. కష్టపడిన కార్యకర్తలందరికీ గుర్తింపు ఇచ్చేందుకు ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మంజులను నియమించడమే నిదర్శనం. పాలకుర్తి నియోజకవర్గంలో గిరిజనులు అధికంగా ఉండటం, గిరిజన యువతను ప్రోత్సహించేందుకే పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు గిరిజన మహిళకు అవకాశం కల్పించడం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిలు యువతకు, నియోజకవర్గ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన అనుముల మల్లారెడ్డి గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ 2019 ఎన్నికల్లో పాలకుర్తి జడ్పీటీసీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. జడ్పీటీసీగా ఓటమిని చవిచూసిన మల్లారెడ్డిని ఐలమ్మ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిల సహకారంతో నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ అధిష్టానానికి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

బతుకమ్మ కుంటలో.. శానిటేషన్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్
మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-జనగామ
జనగామ పట్టణంలో 2 వార్డ్ బతుకమ్మ కుంటలో శానిటేషన్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మకుంటలో పేరుకుపోయిన చెత్త నిలువలను వెంటనే స్పెషల్ డ్రైవ్ చేసి తొలగించాలన్నారు. నిరంతర పర్యవేక్షణ కోసం వాచ్‌మెన్‌ను నియమించి తాగుబోతుల బెడద నివారించాలని కోరారు. వనమహోత్సవంలో నాటిన మొక్కల చెట్ల సంరక్షణ కోసం ట్రీగార్డులు ఏర్పాటు చేసి ప్రతిరోజు నీరు పోయాలన్నారు. ఓపెన్ జిమ్ పనులు వెంటనే పూర్తి చేసి మరికొన్ని పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మహిళల కోసం ప్రత్యేకంగా మరో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యువతలో క్రీడాభివృద్ధి, క్రీడల పట్ల మక్కువ పెంచడం కోసం నెట్ క్రికెట్ కోర్టు, బ్యాడ్మెంటన్ కోర్టు, రింగ్ బాల్ కోర్ట్ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన శానిటేషన్ సేవలు అందించుట కోసం ఇప్పుడున్న శానిటేషన్ కార్మికులకు అదనంగా మరొక 50 మంది కార్మికులను నియమించాలన్నారు. బతుకమ్మ కుంటలో వాకర్స్ కోసం ఇప్పుడున్న టాయిలెట్ (మూత్రశాలను) నిరంతరం శుభ్రపరిచి మరిన్ని నిర్మించాలన్నారు. బతుకమ్మ కుంటలో గ్రీనరీని ఉండే విధంగా చూసి పూర్తిస్థాయిలో పార్కుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ నాయకులు బండ సౌందర్య, కచ్చ గళ్ళ వెంకటేష్, చింతకింది సోమేష్, మచ్చ వెంకటేష్, పుతుకునూరి కనకాచారి, అజ్మీర సురేష్‌నాయక్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ భూమిని పరిరక్షించాలి
అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-పాలకుర్తి
పేద దళితుల కోసం ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన భూమిని పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ అనుబంధ ఎస్సీ సెల్ విభాగం నాయకులు బుధ వారం జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుగ్గిళ్ళ యాకయ్య, నాయ కులు దొంతమల్ల గణేష్, ఎడవెల్లి రమేష్, గాదపాక శ్రీనులు మాట్లాడుతూ మండల కేంద్రంలో గల ప్రభుత్వం కొనుగోలు చేసిన సర్వేనెంబర్-393 లో 2 ఎకరాల భూమికి తప్పుడు కాగితాలు సృష్టించి 10 కోట్లకు విక్రయించి పేదలను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని అమ్ముకున్న బాధ్యులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వేనెంబర్ 393/ఎ, 393/బి గల భూమి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పేరున 28 మార్చి1972 లో వీరమనేని యాదమ్మ భర్త లక్ష్మీ నరసయ్య, వీరమనేని కమలాకర్‌రావు తండ్రి లక్ష్మీ నరసయ్య పేరున (డాక్యుమెంట్ నం 509/1972)ఎస్సీ కార్పొరేషన్‌కు 6 ఎకరాల 32 గుంటలు భూమిని జనగామలో రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ భూమిని సర్వే జరిపించి హద్దులు ఏర్పాటు చేసి పేదలకు చెందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

జీడికల్ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పరిశీలన



నవతెలంగాణ-లింగాలఘనపురం
మండలంలోని జీడికల్ శ్రీవీరాచల జీడికంటి శ్రీరామచంద్రస్వామి దేవస్థానంలో ఈనెల 14వ తేదీ నుండి జరగబోయే బ్రహ్మోత్సవాల కొరకు బుధవారం జీడికల్ దేవస్థానం దగ్గర జరగుతున్న అభివృద్ధి పనుల కార్యక్రమల గురించి డీపీవో స్వరూప, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్), దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తిలు సందర్శించి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపిఒ రఘురామకృష్ణ, దేవస్థాన ఈవో చిందం వంశీ, జనగామ ఉప్పలమ్మ టెంపుల్ ఈవో కెకె.రాములు, ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిటకోరు సంపత్, మండల్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరాయ రాజు, దేవస్థాన డైరెక్టర్లు ఐలేష్, యువజన నాయకులు ధారం నవీన్ , గంగాధర్, గ్రామ మండల నాయకులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గ్రూప్-3 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే ఉదయం 9 గంటల 30 నిమిషాలకు, మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తామని, జిల్లాలో గ్రూప్-3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఆయన గ్రూప్- 3 పరీక్ష బయోమెట్రిక్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, బయోమెట్రిక్ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ (1,364) గ్రూప్-3 పోస్టులకు గాను మూడు పేపర్ల వారీగా ఈ నెల 17వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష, అలాగే 18వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 3 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (5446) మంది అభ్యర్థులు (16) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-3 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్‌లు-16, డిపార్టుమెంటల్ అధికారులు-16, అబ్జర్వర్‌లు-16, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు నలుగురు, బయోమెట్రిక్ అధికారులు-43, ఐడెంటిఫికేషన్ అధికారులు-55, నాలుగు రూట్లలో నలుగురు రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అభ్యర్థులు ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు బయోమెట్రిక్ విధానంపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈసమీక్ష సమావేశంలో కలెక్టరేట్ ఏఓ మన్సూరీ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి
కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో టీజీపీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
హైదరాబాద్ కార్యాలయం నుంచి టీజీపీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి బుధవారం నవంబర్ 17, 18వ తేదీల్లో జరగనున్న గ్రూప్-3 పరీక్ష ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగాటీజీపీఎస్సీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ అటెండెన్స్, పోలీస్ బందోబస్తు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు చేస్తూ పరీక్ష కేంద్రానికి 3 కిలోమీటర్ల పరిధిలో జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలన్నారు. కుర్చీలు, బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ డివైసెస్ వంటివి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపిరామ్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంస్థలకు రిజర్వేషన్ తప్పనిసరి: డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్
నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కోసం నిర్వహించే ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. దివ్యాంగుల సంక్షేమ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు దివ్యాంగుల టోల్ ఫ్రీ నంబర్ 155326 లో సంప్రదించాలని కోరారు.

నేటి నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు
నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ బుధవారం తెలిపారు.14న ఉదయం 10:30 గంటలకు జాతీయ పతాకావిష్కరణతో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు.15వ తేదీన పుస్తక ప్రదర్శన సభ్యత్వ నమోదు, 16వ తేదీన ఇంటర్నెట్ బుక్స్ పై వ్యాసరచన పోటీలు, 17వ తేదీ ఆదివారం జనగామ రచయితల సంఘంచే కవి సమ్మేళన కార్యక్రమం, 18వ తేదీన పర్యావరణం పచ్చదనంపై చిత్రలేఖనం 19వ తేదీన మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలు, బాలికలకు రంగోలి పోటీలు 20వ తేదీ ముగింపు సమావేశంలో బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. వ్యాసరచన చిత్రలేఖనం పోటీలకు ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందని, రంగోలి పోటీలకు పది మందికి మించకుండా ప్రతి పాఠశాల నుండి ఒక గ్రూపు మాత్రమే పాల్గొనాలలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పేర్లను ఈనెల 14వ తేదీలోగా ఎం.సుధీర్ కార్యదర్శి, గ్రంథాలయ అధికారికి పంపించాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమానికి పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

గంజాయి పట్టివేత.. నిందితుడు అరెస్ట్..
నవతెలంగాణ-నర్మెట్ట
భారీ గంజాయి పట్టుకున్న ఘటన నర్మెట్ట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై నగేష్ తెలిపిన వివరాల ప్రకారం. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన తుకున ప్రధాన్ అనే వ్యక్తి ఒరిస్సా రాష్ట్రంలోని పోల్పని గ్రామానికి చెందిన వసంత్ అనే వ్యక్తి దగ్గర 18 కిలోల ఎండు గంజాయిని కొనుగోలు చేసి గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌లో అధిక ధరకు అమ్మడానికి ఈస్ట్ కోస్ట్ రైలు ఎక్కి వస్తుండగా వరంగల్‌లో రైల్వే పోలీస్‌లు తనిఖీ చేస్తుండగా ఇతను భయపడి జనగామ రైల్వే స్టేషన్‌లో దిగి స్టేషన్ చివర దాక్కొని పారిపోవాలనే ఉద్దేశంతో బుధవారం ఆటో ఎక్కి నర్మెట్ట గ్రామానికి వచ్చి తిరిగి వెళ్తామని బస్సు కోసం గుంటూరుపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వేచి ఉండగా అనుమానం వచ్చి చెక్ చేయగా అతని దగ్గర గల రెండు ట్రాలీ బ్యాగులలో 10 గంజాయి ప్యాకెట్లు 18.7 కిలోలు ఉన్నాయి. పంచ్‌ల సమక్షంలో వాటిని స్వాధీన పరచుకొని నేరస్తుడిని అదుపులోకి తీసుకొని విచారించి పంచనామా అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.





నవతెలంగాణ వార్త కథనానికి స్పందన
ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం..

నవతెలంగాణ- దంతాలపల్లి

కదలని వడ్ల రాశులు... వాతావరణంతో రైతుల ఆందోళన..రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే లారీలు రాక ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రాంతాలలో మూలుగుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు వస్తే తడుస్తాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనే వార్త మండల కేంద్రంలో 'నవతెలంగాణ' దినపత్రికలో బుధవారం పచురితమైన వార్తకి స్పందించిన వ్యవసాయ అధికారులు బుధవారం కాంటాల వద్ద కొనుగోళ్లు నిర్వహించారు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

ఎన్యూమరేటర్లకు పని భారం తగ్గించాలి
టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న కులగణన సందర్భంగా ఎన్యుమరేటర్లుగా నియమించబడ్డ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సర్వే చేసిన కుటుంబాల ఆధారంగా రెమ్యూనరేషన్ ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్లకు పని భారం తగ్గించాలని, ఇంకా కొంత ఎక్కువ మందిని ఎన్యుమరేటర్లుగా తీసుకొని ప్రతి ఎన్యుమరేటర్‌కు 100 లోపు కుటుంబాలు వచ్చేటట్టుగా చర్య తీసుకోవాల్సిందిగా జిల్లా అధికారులను కోరారు. ప్రస్తుతం ఒక ఎన్యుమరేటర్‌కు150, 175, 180, 200 కుటుంబాలు కేటాయించడం తలకు మించిన భారంగా మారుతుందన్నారు. కావున ఈవిషయమై జిల్లా కలెక్టర్ పునరాలోచన చేసి ఎన్యుమరేటర్ల సంఖ్యను పెంచాలని ఆయన కోరారు. ఎనిమరేటర్లకి ఇచ్చే రెమ్యూనరేషన్ సర్వే చేసిన కుటుంబాల ఆధారంగా ప్రకటించి సర్వే పూర్తయిన వెంటనే ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి
జిల్లా అధ్యక్షులుగా చిర్ర అనిల్‌గౌడ్ నియామకం

నవతెలంగాణ-మరిపెడ



పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా చిర్ర అనిల్‌గౌడ్‌ను నియమించినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింగారం ప్రేమ్‌కుమార్ మంగళవారం కాకతీయ యూనివర్సిటీ కేంద్రంలో ప్రకటన విడుదల చేశారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన చిర్ర అనిల్‌గౌడ్ ను తెలంగాణ పేదల, ఆర్థిక రాజ్యాధికారం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమించారు. అనిల్‌గౌడ్ సేవా కార్యక్రమాలను గుర్తించి నియమించినట్లు తెలియజేశారు. మహిళా హక్కుల చట్టాలపై, వితంతు వికలాంగుల సదస్సులు నిర్వహించి అనేక కార్యక్రమాలు చేసినందుకు అతని సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు తెలియజేశారు. ఈసందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో జిల్లా అధ్యక్షుడు పదవి ఇచ్చిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు సింగారం ప్రేమ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌లకు, తన ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు, జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

కందికొండ జాతర ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ - కురవి



కందికోండ గ్రామంలో శుక్రవారం జరిగే కందగిరి లక్ష్మి నరసింహస్వామి జాతర ఏర్పాట్లను కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రానాయక్ సహకారంతో అన్ని సౌకర్యాలు అధికారులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జాతర పనులను పరిశీలించిన అయన సంతృప్తి వ్యక్తం చేశారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రావాలని కోరారు. ఈకార్యక్రమంలో కందికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ లచ్చిరాంనాయక్, మహబుబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, బండి లక్ష్మారెడ్డి, సీరోలు మండల నాయకులు మలిశెట్టి వేణు, చిప్పరపల్లి వెంకన్న, కందికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దువ్వ సైదులు, అయ్యగారిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగల జనార్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కుల నాగన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన ఏపీఎంగా ఉపేందర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ- దంతాలపల్లి

దంతాలపల్లి స్వయంకృషి మండల సమాఖ్య ఎపీఎంగా సంగ ఉపేందర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మహబూబాబాద్ జిల్లా నుండి బదిలీపై మండల కేంద్రానికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన దివాకర్ రాయి డీఆర్‌డీపీ హెడ్ క్వార్టర్‌కి వెళ్లారు. ఈసందర్భంగా నూతన ఎపీఎం మాట్లాడుతూ ప్రజలకు, మహిళలకు, నిరంతరం అందుబాటులో ఉంటూ మహిళా సంఘాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సిబ్బంది నూతన ఏపీఎంకి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు డి.వెంకన్న, జి.రమణమ్మ, ఎంఎస్ ఎ.లింగయ్య, సీవో రమేష్, వీవోఏలు చిల్ల నిరంజన్, మంజుల, పద్మ ఉమా సోమశేఖర్, రమేష్, రజిత, జానకి, శ్రీలత తదితరులున్నారు.

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి ఆహ్వానం..

నవతెలంగాణ-పెద్దవంగర:



పెద్దవంగర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనగిరి లింగమూర్తి కూతురు కావ్య-సాయి కిరణ్‌ల వివాహం ఈనెల 17న మండల కేంద్రంలోని సాయిగార్డెన్ లో జరగ నుంది. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి వివాహానికి ఆహ్వానిస్తూ బుధవారం శుభలేఖను అందించారు.

పండించిన పంట దొంగల పాలు..
20 బస్తాల ధాన్యంను అపహరించిన దుండగులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఆరు నెలలుగా కష్టపడి పండించిన పంట రైతుకు చేతికి వచ్చి అప్పులు తీర్చుకొని కుటుంబ అవసరాల కొరకు రేయింబవళ్లు కష్టపడతారు. ఇదిలాగా ఉండగా మరికొందరు దొంగలు సులువుగా డబ్బు సంపాదించుకోవాలని తప్పుడు మార్గానికి వెళ్లి సామరస్యంగా దొంగతనంతో డబ్బులు సంపాదించుకొని జల్సాలకు అలవాటు పడి సన్నాకారి రైతులకు ఉరితాడుల తయారైన ఘటన ఇనుగుర్తి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన కొమ్మనబోయిన భిక్షం తనకు ఉన్న 2 ఎకరాల భూమిలో వరి సాగు చేస్తున్నాడు. కోతకు వచ్చిన పొలాన్ని హార్వెస్టింగ్ చేయించి తమ పొలంలో ఓచోట రాశిని ఏర్పాటు చేశాడు. ఎవరు లేని సమయంలో కొందరు దుండగులు మంగళవారం రాత్రి వరి ధాన్యాన్ని సుమారుగా 20 బస్తాలు దొంగతనానికి పాల్పడ్డారు. చేతికి వచ్చిన పంట దొంగల పాలు కావడంతో తమ ధాన్యాన్ని దొంగలించిన వారిపై చర్యలు తీసుకోవాలని కన్నీరు కారుస్తూ బుధవారం పోలీసులను ఆశ్రయించాడు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
గురువారం నవంబర్ 14, 2024
www.navatelangana.com

బాలల హక్కుల పరిరక్షణకై పాటుపడాలి

నవతెలంగాణ-తొర్రూరు

బాలలు శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉన్నప్పుడే సమాజంలో భవిష్యత్ తరాలు పటిష్ఠంగా నిర్మించబడతాయని, అందుకు రాజ్యాంగం బాలల అభ్యున్నతికి కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సవ్యంగా పాటిస్తే సరిపో తుందని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జిల్లా ఇన్‌ఛార్జ్ దొనికెన కుమారస్వామి అన్నారు. నవంబర్14న చిల్డ్రన్స్ డే సందర్భంగా బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో బాలల హక్కులపై పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దార్థ హైస్కూల్ లో సమాజాభివృద్ధిలో బాలల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ, వికాస్ హై స్కూల్‌లో సాహస బాలలు-స్ఫూర్తి సందేశాలపై వకృత్వ పోటీలు, సెయింట్ సావియో హై స్కూల్ లో సాంప్రదాయబద్ధమైన బాలల గేయాలపై పాటల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాశ్, ట్రస్మా తొర్రూరు మండల అధ్యక్షుడు తాళ్ళపెల్లి రమేష్ గౌడ్, మొగుళ్ళ రవీంద్రనాథ్, వేణుమాధవ్, ప్రభాకర్, భానుచందర్, నాగరాజు, గోపాల్, రాఘవరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠశాలల బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం..



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-గూడూరు

రైతును రాజును చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తు న్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో అయోధ్యపురం, గూడూరు మండల కేంద్రం, జీసీసీ ఆధ్వర్యంలో సీతానగారం గ్రామంలో, లైన్ తండాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మురళీనాయక్ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపార. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వా నిదేనని, దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోళ్ల పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చ రించారు. ఈకార్య క్రమంలో ఎంపీడీవో వీర స్వామి, ఐకేపీ ఏపీఎం రవీందర్, వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్‌మాలిక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవ పెద్ది ప్రదీప్‌రెడ్డి, వాంకుడోత్ కొమ్మాలు, మాదాసి రమేష్, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కులగణన దేశవ్యాప్తంగా జరపాలి..

ఎన్నికల హామీలను అమలు చేయాలి
కురవి మండల మహాసభలో
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-కురవి

స్వాతంత్ర్యం అనంతరం నుండి దేశంలో కులగణన జరగక వెనుకబడిన కులాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురవుతున్నారని వారికి రాజ్యాంగబద్ధంగా అందించే సంక్షేమ పథకాలు అందక పేదరికంలో కూరకపోతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) కురవి మండల ఎనిమిదవ మహాసభలు రాజోలు గ్రామం చల్లగొల్ల లక్ష్మినగర్, పిట్టల దర్గయ్య ప్రాంగణంలో జరిగిన ఈమహాసభకు అధ్యక్ష వర్గంగా జక్కుల మల్లయ్య, మాలోత్ కిషన్, కొమ్ము మంజులలు వ్యవహరించారు. ఈమహాసభకు ముందు మహాసభల ప్రారంభ సూచకగా పార్టీ పతాకాన్ని సీపీఐ(ఎం) సీనియర్ సభ్యులు కొంపెల్లి వీరయ్య ఆవిష్కరించారు. ఈమహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికలలో దేశ ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వ శర్మలు అనేక ప్రసంగాలలో ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి చేసిన అభివృద్ధిని చెప్పుకోవాలి తప్ప విద్వేషపు ప్రసంగాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు మంచిది కాదన్నారు. అదేవిధంగా దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల ఆర్థిక, సామాజిక స్థితిగతుల గురించి ప్రభుత్వం దగ్గర సరైన సమాచారం లేదని, వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవడానికి తగిన ప్రాతిపదికగా ఉండడం లేదని, అందుకే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి వెనుకబడిన తరగతుల సమగ్రమైన సమాచారాన్ని సేకరించి అందులో వెనుకబడిపోయిన వారి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బిజెపి ప్రభుత్వం పదేపదే కుల, మతాలను రాజకీయాల కోసం వాడుకుంటున్నప్పటికీ వెనకబడిన కులాల అభివృద్ధి గురించి చిత్తశుద్ధి కనపరచడం లేదని అందుకే కులగణన చేపట్టడానికి



వెనకాడుతుందన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతన్నకి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతు భరోసాను వెంటనే రైతులకు అందజేయాలని కోరారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఇండ్ల నిర్మాణానికి అర్హులకు రూ.ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం, రూ.పది లక్షల కేంద్రం ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ పెంచి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను పెంచకుండా ఉన్న కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి ధాన్యాన్ని ఆరపోసి ఉన్న మ్యాచర్ పేరుతో కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. అలాగే రైస్ మిల్లుల వద్ద మూడు నుండి నాలుగు కిలోల ధాన్యాన్ని కటింగ్ చేసే పద్ధతిని మానుకోవాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం() ఉద్యమాలను నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, శెట్టి వెంకన్న, మండల కార్యదర్శి మలేడి కోటయ్య, నల్లపు సుధాకర్, పిట్టల వెంకన్న, ఎస్‌కే.మాల్సూర్, గంధసిరి శ్రీనివాస్ చల్లగొల్ల మల్లయ్య, జంగం ఉప్పలయ్య, పోతుగంటి మల్లయ్య కొల్లూరి సత్యం, కొండ బత్తుల వెంకన్న, కడియం సత్యం, వినోద, కొర్ని రాములు, మల్లమ్మ, అచ్చాలి, వీరలక్ష్మి, నాళం వెంకన్న, రాయల మనోహర్, గొల్లపల్లి భిక్షపతి, ఆమెడ నాగయ్య, కట్ల కృష్ణయ్య గంధసిరి జ్యోతిబసు, తగరం తిరుపతి, మట్టపెల్లి కృష్ణమూర్తి, గొల్లపల్లి కృష్ణ, బస్వ అనిల్, తదితరులు పాల్గొన్నారు..

క్రీడలకు పుట్టినిల్లు ప్రభుత్వ గురుకులాలు..
మరిపెడ సీఐ రాజ్ కుమార్‌గౌడ్

నవతెలంగాణ-మరిపెడ



విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అత్యంత ముఖ్యమని క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని, ఈక్రీడలకు పుట్టినిల్లు ప్రభుత్వ గురుకులాలు పనిచేస్తున్నాయని మరిపెడ సీఐ రాజ్ కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం మరిపెడ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలుర పాఠశాలలో భద్రాద్రి కొత్తగూడెం జోన్ పదవ క్రీడలు మూడవరోజు ఉత్కంఠ భరితంగా సాగిన క్రీడలను ఆయన ప్రారంభించారు. మరిపెడ వర్సెస్ మణుగూరు మధ్య సాగిన కబడ్డీ జట్ల మధ్య మ్యాచ్‌ని సీఐ ప్రారంభించారు. అనంతరం అంతకుముందు క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాలు క్రీడా కేంద్రాలుగా వర్ధిల్లుతున్నాయని, వాటి స్ఫూర్తిని విద్యార్థులు కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ దయాకర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపక బృందం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కోచ్‌లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు శివకుమార్ ఎంపిక

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఖోఖో పోటీలు ఈనెల 6న వరంగల్‌ల జరిగిన ఈ క్రీడలో జడ్పీహెచ్‌ఎస్ కేసముద్రం విలేజ్ విద్యార్థి బానోత్ శివకుమార్ ఎంపిక య్యాడు. ఈనెల 15, 16, 17న తాండూరులో రాష్ట్రస్థాయి పోటీలకు వరంగల్ జిల్లా నుండి శివకుమార్ పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాంనర్సయ్య తెలిపారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యా, ఉపాధి అవకాశాల్లో స్పోర్ట్స్ కోట ఉంటుందని తెలిపారు. శివకుమార్ ఎంపికకావడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి పద్మను, ఎంపికైన శివకుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సభ్యులు అభినందించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన మండలంలోని గుర్తూరు, అమ్మాపురం గ్రామాల్లో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాంపు చైర్మన్ లయన్ మున్నూరు కోటయ్య ఆధ్వర్యంలో స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. 62 మంది వృద్ధులను పరీక్షించగా 16 మందికి కేటరాక్ట్ సర్జరీ అవసరమని నిర్ధారించారు. వీరిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించి ఉచితంగా మందులు, అద్దాలు ఇప్పించి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లయన్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి, తమ్మెర విశ్వేశ్వరరావు, తమ్మెర వీరభద్రరావులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

ఆర్ఓఆర్ పాటిస్తూ ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు చేపట్టాలి
జిల్లాలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం
ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ నిధులు వారికే కేటాయించాలని అన్ని ప్రభుత్వ శాఖలలో రోస్టర్ విధానం పాటిస్తూ పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, రెవెన్యూ, పోలీస్, పంచాయ తీరాజ్ ఇంజినీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, డీఆర్‌డీవో జడ్పీ సీఈవో, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ గృహాల శాఖల మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా కాళోజి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలతో నివాళు లర్పించారు. ఈ సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌లు మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను. జిల్లా ఎస్పీ, కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు చైర్మన్‌ను కోరారు. ఈసందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని తొర్రూరు మహబూబాబాద్, ఆర్డీవోలు, గణేష్ కృష్ణవేణి, పోలీస్ అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నర్మదను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదికను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసులు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ఎస్సీ ఎస్టీల భూములను కబ్జాలు కాకుండా పరిరక్షించాలని, పరిశ్రమల శాఖ పెండింగ్‌లో ఉన్న పథకాల అమలు పెండింగ్ ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి రూ.1000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథ్‌కేకన్‌లు మాట్లాడుతూ జిల్లాలో నమోదైన కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్‌కు అందజేస్తామని, జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ, విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్‌వత్సల్ టోప్పో, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీఓ గణేష్, కృష్ణవేణి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబునాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, గుండాల నరసయ్య, కె.సంజీవరావు, పి.సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి.అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ మధుసుదన్‌రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, సిపిఓ సుబ్బారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడు సైదులురావు
సీపీఐ(ఎం) అధ్వర్యంలో వేజేళ్ల 22వ వర్ధంతి

నవతెలంగాణ-గార్ల:

అణగారిన వర్గాల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన నిస్వార్థ కమ్యూనిస్టు నాయకులు వేజేళ్ల సైదులు రావు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండా రాజన్నలు అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం క్రాస్‌రోడ్డులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సైదులు రావు 22వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా సైదులురావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కార్యదర్శి అలవాల సత్యవతి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ ఉన్నత కుటుంబంలో జన్మించిన సైదులురావు బయ్యారం-గార్ల మండలాలలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ఇల్లందు డివిజన్ నాయకులుగా పని చేశారని చెప్పారు. బ్యాడ్మింటన్ జిల్లా క్రీడాకారుడిగా ఉంటూనే సత్యనారాయణ పురం గ్రామంలో బూర్జువా, భూ సామ్యా వర్గాలు చేస్తున్న దోపిడిలను, అరాచకాలపై వ్యవసాయ కూలీలు, ప్రజలను సమీకరించి పోరాటాలు చేశారన్నారు. సీపీఐ(ఎం) పార్టీ, ప్రజా సంఘాల శిక్షణ తరగతులను సొంత ఖర్చులతో నిర్వహించి తుదిశ్వాస వరకూ ఎర్రజెండాను వీడలేదని, సైదులు రావు చేసిన ప్రజా సేవలను కొనియాడారు. సైదులు రావు సతీమణి కరణమ్మ ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా అల్పాహారం అందించడం వారికి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం



పట్ల ఉన్న నిబద్ధతను తెలియ పరుస్తుందన్నారు. సైదులురావు ఆశయాలను భావితరాలకు అందిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయడమే సైదులు రావు కు ఇచ్చే నిజమైన నివాళులన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) బయ్యారం మండల కార్యదర్శి నంబూరి మధు, కై బాబు, జక్క సత్యం, అంబటి వీరస్వామి, నాగరాజు, మల్లయ్య, సర్వర్, ప్రవీణ్ కుమార్, వై. వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, రమేష్, బుజ్జి, బయ్యారం మండల నాయకులు మోహన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మలహర్‌రావు ఏవోగా శ్రీజ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల నూతన వ్యవసాయ అధికారిగా శ్రీజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ అధికారికి మండల ఫర్టిలైజర్స్ డీలర్స్ శాలువాతో సన్మానించారు. ప్రస్తుతం పని చేసిన ఏవో అత్తే సుధాకర్ మంచిర్యాల జిల్లా భీమారం డిప్యూటేషన్ పై వెళ్లగా ఆయనకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఏవో శ్రీజ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖపరంగా అందాల్సిన సేవలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్స్ బుర్ర సుధాకర్, తాళ్ల రాజేందర్, అల్లాడు సురేష్, బొమ్మ రమేష్‌రెడ్డి, మల్క రాజేశ్వరరావు , అవిరినేని రఘుపతిరావు, దర్శి రాజేందర్, దుదిల్ల సత్యం, నల్లాల శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

సర్వేకు ప్రతి కుటుంబం సహకరించాలి

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం సర్వాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని జగ్గన్న గూడెం పక్కన ఉన్న 20 గొత్తికోయ కుటుంబాలను సర్వాపూర్ జీపీ కార్యదర్శి అజ్మాత్ బుధవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అజ్మిత్ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ కులగణనసర్వే ను ప్రతి కుటుంబం విధిగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సామజిక ఆర్థిక రాజకీయ, కుల గణన సర్వే వల్ల ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయాని తెలిపారు. ఈ కార్యక్రమంలోకారోబార్ మంకిడి వినోద్, గ్రామస్తులు లింగమూర్తి, బీమా, సాంబ, లక్ష్మన్ పాల్గొన్నారు.

అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

71వ అఖిల భారత సహకార వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 20వరకు నిర్వహించనున్న 71వ అఖిల భారత సహకార వారోత్సవాలపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సహకార శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించనున్న వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని క్లస్టర్, మానిటరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం "వికసిత భారత్" నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర అనే అంశంపై వారోత్సవకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారులు. ఈ సందర్భంగా కార్యక్రమాల షెడ్యూల్ కలెక్టర్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్ పాల్గొన్నారు.

కాలేశ్వరంలో టోల్‌గేట్ ఏర్పాటుకు నేడు టెండర్

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో టోల్‌గేట్ ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో నేడు గురువారం వేలంపాట నిర్వహిస్తున్నట్టు గ్రామ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానమాచరించి, ప్రముఖ పుణ్యక్షేత్రమైన "శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి" వారి దర్శనానికి హాజరయ్యే సందర్శకుల సౌకర్యార్థం ప్రత్యేక పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా వాహనాల ఎంట్రీ/పార్కింగ్ ఫీజు వసూలు చేసేందుకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018, సెక్షన్ 107, 108ల కింద, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాల మేరకు టోల్‌గేట్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ టెండర్ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11.30లకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవచ్చని సూచించారు.



బాధిత కుటుంబానికి యాదవ సంఘం పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని రాపల్లికోట గ్రామానికి చెందిన బట్టి మల్లయ్యయాదవ్ ఇటీవల చనిపోవడంతో కర్మ కార్యక్రమానికి కాటారం డివిజన్ యాదవ సంఘం నాయకులు హాజరై ఆ కుటుంబాన్ని పరా మర్శించారు. అనంతరం చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మలహర్ మండల మాజీ ఎంపీపీ రామన్న యాదవ్ డివిజన్ నాయకులు గడ్డం చంద్రయ్యయాదవ్, అబినేని ఐలన్నయాదవ్, కే చిన్న మల్లయ్యయాదవ్, మొగిలి రాజుయాదవ్, మహాదేవపూర్ మండల నాయకులు కాత్రేవుల లచ్చయ్యయాదవ్, కాటమేన రాజయ్యయాదవ్, మల్లేష్‌యాదవ్, నవీన్‌యాదవ్, రాపల్లికోట యాదవ్, సంఘం అధ్యక్షులు పంచిక మల్లేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు కళ్ల గట్టయ్య యాదవ్, గ్రామ యాదవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సుద్ధపల్లి పవన్‌కు మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

చిట్యాల మండలం గిద్దెముత్తారం గ్రామానికి చెందిన సుద్ధపల్లి పవన్ బైక్ అదుపు తప్పి ప్రమాదానికి గురై హనుమకొండలోని ఆదిత్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న టేకు మట్ల మాజీ జెడ్పీటీసీ ఆస్పత్రికి వెళ్లి పవన్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. పవన్ కుటుంబ సభ్యు లకు మనోధైర్యం కల్పించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌తో పాటు అధికారులపై రైతులు దాడికి పాల్పడటానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మారు మూల గ్రామాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు తప్పుడు నిర్ణయమని తెలిపారు. అధికా రులకు రక్షణ కల్పించకుండా ప్రజా భిప్రాయ సేకరణకు పంపడం సరి కాదన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతి రేకంగా పని చేసే ఏ ప్రభుత్వమైనా గంగలో కలిసిపోవడం ఖాయమన్నారు. ఇచ్చిన హామీలను పక్కనబెట్టి నిరుపేదల నాశనం కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజుల దగ్గర పడ్డాయని విమర్శించారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహదేవపూర్



ఎమ్మార్పీఎస్ మహదేవ్‌పూర్ మండల నూతన కమిటీని బుధవారం ఎన్ను కున్నారు. మండల అధ్యక్షుడిగా బెల్లంపెల్లి సురేష్‌మాదిగ, మండల ఉపాధ్యక్షుడిగా కొయ్యల భాస్కర్, కార్యదర్శిగా తుడిచర్ల బాలమల్లు, ప్రధాన కార్యదర్శిగా లింగాల లింగాల నిఖిల్ ఎన్నికయ్యారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడారు. రాష్ట్రం ప్రభుత్వం తీరును తీవ్రంగా విమర్శించి వర్గీకరణ విషయంలో రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆలస్యంపై మండిపడ్డారు. వర్గీకరణ చెయ్యకపోతే రాష్ట్రం అగ్నిగుండమతుందని హెచ్చరించారు. అనంతరం ఎంఎస్పీ జిల్లా నాయకుడు అంబాల చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీరు మాల వర్గానికి కుమ్ము కాస్తున్నారని, ఇలా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్, అధికార ప్రతినిధి బిక్షపతి మాదిగ, ఎంఎస్‌పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు దోర్నల్ రాజేందర్, బిక్షపతి నోముల శీను సీనియర్ నాయకులు ధర్మయ్య, లింగాల సమ్మయ్య, మంచినీళ్ల దుర్గయ్య, తూడిచెర్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్

నవతెలంగాణ-ములుగు



జిల్లా ప్రజలు ఇష్టంతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారని,ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలను వైద్యులు,సిబ్బంది అందిస్తున్నారని, వైద్యులకు, సిబ్బందికి పనిభారం ఉన్న ప్రేమతో వైద్య సేవలు అందించాలనీ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య ఆసుపత్రుల పని తీరు పరిశీలకుడిగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ బుధవారం జిల్లా ఆసుపత్రిని, మెడికల్ కాజేజిని, ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రిని, ఆత్మకూరు, గోవిందరావుపేట, పస్రా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ములుగు, ఏటూరునాగారం ఆసుపత్రులలో అన్ని వార్డులు తిరిగి పేషంటు, వారి బంధువులను ట్రీట్మెంట్, భోజన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఇష్టంగా ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నామని, ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లాలసిన అవసరం లేదని డాక్టర్లు, సిబ్బంది బాగా చూసుకుంటున్నారని, అన్ని రకాల సదుపాయాలను అందిస్తున్నారని, మెరుగైన వైద్యం అందిస్తున్నారని అన్నారు. ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రులు మంచి సేవలు అందిస్తున్నాయని ఇంకా మెరుగైన సేవలు అందించాలని సూచనలిచ్చారు. మందులు నిరంతరాయంగా సరఫరా కావడానికి, సిబ్బంది కొరత తీర్చడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమావేశంలో జిల్లా డిసిహెచ్ఓ ప్రభుత్వ జనరల్ అసువత్రి సూపరింటిండేంట్ డాక్టర్ జగదీశ్వర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహనలాల్, ఆర్ఎంఓ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, ఏటూరునాగారం సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్, డాక్టర్ రఘు, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ వినయ్,డాక్టర్ బిక్షపతి రావ్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ధాన్యం కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురువారం వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారు లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో పౌర సరఫరాలు, సంస్థ, మార్కెటింగ్, సహకార శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, ట్యాబ్ ఎంట్రీ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటిదశలో ఏర్పాటు చేయనున్న 169 కొనుగోలు కేంద్రాలను గురువారం వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సీజన్ ప్రారంభమైందని అన్ని ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లుతో పాటు మాయిచ్చర్స్, తార్పాలిన్లు, తూకపు యంత్రాలు, ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మల్హర్ మండల పర్యటనలో టార్పాలిన్లు కనిపించలేదని అన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కేంద్రాలు రైతులు గుర్తించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు వేరువేరుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని, ఏదేని ఇబ్బంది వస్తే కొనుగోలు కేంద్రాల ఇంచార్జిని బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు రవాణా చేసేందుకు వాహనాలు ఏర్పాటుతో పాటు హమాలీలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఎప్పటికప్పుడు ఓపిఎమ్మెస్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 7రకాల రిజిస్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు అప్రమత్తంగా వుంటూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మిల్లర్ల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని అన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని శాతం వచ్చిన తరువాత నేరుగా కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే విధంగా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా దాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, ట్యాబ్ ఎంట్రీ సిబ్బంది పాల్గొన్నారు.

జోనల్ క్రీడలలో జాకారం విద్యార్థుల ప్రతిభ

కబడ్డీ అండర్-19లో విజేత

డాక్టర్ రాములు ఆధ్వర్యంలో వైద్య సేవలు

నవతెలంగాణ-ములుగు



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల క్రీడల కాళేశ్వరం జోన్ పోటీలు జాకారం గురుకులంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జాకారం గురుకులం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతుండగా వివిధ గురుకులకు చెందిన క్రీడాకారులు వివిధ రంగాల పోటీల్లో పాల్గొనగా, గెలుపు కోసం పి ఈ డి పీఈటీలు శిక్షణ మెలుకువలు అందించి గెలుపు కోసం కషి చేశారు. ఈ పోటీల్లో జాకారం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కబడ్డి అండర్ 19 లో జాకారం విద్యార్థులు విజేతగా నిలువగా, అండర్ 14 లో ఏటూరు నాగారం విద్యార్థులు విజేతగా నిలిచారు. అందరి అభినందనలు పొందారు. ఈ సందర్భంగా డీసీఓ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు ఫోటో ఎగ్జిబిషన్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలోని డిసీఓలు బిక్షపతి, శ్రీనివాస్, యాదగిరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. క్రీడాకారులకు డాక్టర్ సి హెచ్ రాములు ఆధ్వర్యంలో వైద్య సేవ అందించి మందులు పంపిణీ చేశారు. వైద్య బృందం జాయిసీ రాచెల్, వెంకన్న, తిరుమల, నసీమ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్రీడాకారులకు నాణ్యమైన భోజనంతో పాటు వసతులు ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నల్లబెల్లి సాంబయ్య పటేల్ జాకారం పాఠశాల ఉపాధ్యాయుల బృందం సురేష్‌బాబు, రామ్‌రెడ్డి, పిచ్చిరెడ్డి మమత, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, భాస్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే 'చెకుముకి'

ఇన్‌చార్జి హెచ్‌ఎం సక్రు నాయక్

కాటాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో చెకుముకి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-తాడ్వాయి



పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కాటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు సక్రునాయక్ తెలిపారు. బుధవారం ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్ ఆదేశాల మేరకు మండలంలోని కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి హెచ్ఎం సక్రు నాయక్, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఉపాధ్యాయులు పాపారావులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్తులో పోటీ పరీక్షలపై భయం ఉండదని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలంటే చెకుముకి ప్రతిభా పరీక్షలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. చెకుముకి పోటీ పరీక్షల్లో విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఎంతో దోహద పడతాయన్నారు. విజ్ఞానం పై ఆసక్తి పెంచుకొని మూఢనమ్మకాలను పారద్రోలాలన్నారు. ఎస్.కె నిజాముద్దీన్, ఎండి హర్షిని, రామ్ చరణ్, సమరీన్, నిశ్రుద్దీన్ అనే విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోరంట్ల రాజేష్, అక్బర్ పాషా, జీవన్ లాల్, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, జైపాల్, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై దాడి అమానుష చర్య

జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ కన్వీనర్

మడుగూరి నాగేశ్వరరావు

నవతెలంగాణ-ములుగు



వికారాబాద్ జిల్లా లగిచెర్లలో ఫార్మా కంపెనీ పరిశ్రమల ఏర్పాటు కొరకు భూసేకరణ కోస గ్రామసభ ఏర్పాటు చేస్తున్న సమయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్, ఇతర జిల్లా స్థాయి అధికారులపై జరిగిన దాడి అమానుష చర్య అని, ములుగు జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ కన్వీనర్ మడుగూరి నాగేశ్వరరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ వివిధ వార్తాపత్రికల ద్వారా వివిధ ఛానల్‌లల్లో ప్రత్యక్ష సాక్షులు చెప్పిన ప్రకారం ఈ దాడి ఒక పథకం ప్రకారం చేసినదని, రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయులను భయకంపితులను చేసి, వారిని గ్రామాలలో రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నా సంఘ విద్రోహశక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి జరిగిన సమయంలో స్వల్పంగా గాయపడిన అధికారులు తిరిగి వెళుతుంటే వెంటపడి, వెంటపడి దాడి చేయడం పట్ల ఉద్యోగ వర్గాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దాడులకు పాల్పడ్డ వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని రాపెల్లికోటకు చెందిన బట్టి పెద్దగొళ్ల మల్లయ్యయాదవ్ దశదినకర్మ సందర్భంగా బుధవారం ఆ కుటుంబాన్ని రాపెల్లికోట అఖిల భారత యాదవ మహా సభ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు పంచిక మల్లేష్, యాదవ్ సంఘ మహాదేవపూర్ మండల నాయకులు కాటవేణి రాజయ్యయాదవ్, కళ్ల కట్టయ్యయాదవ్, కాత్రేవుల నవీన్‌యాదవ్, అనుముల రవీందర్‌యాదవ్, బట్టి శ్రీశైలం యాదవ్, బట్టి సతీష్‌యాదవ్, బట్టి తిరుపతియాదవ్, పన్నాల సురేందర్‌యాదవ్, మొగిలి, రాజ్‌కుమార్‌యాదవ్‌తో పాటు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.



మత్స్యకారుల అభివృద్ధికి కృషి

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు రఘు

నవతెలంగాణ-ములుగు

మత్స్యకారులు అభివృద్ధికి కృషి చేస్తానని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు సాధు రఘు అన్నారు. ములుగు సొసైటీ పరిధిలోని రామప్ప చెరువులో 80ఎంఎం నుంచి 100ఎంఎం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 50శాతం సబ్సిడీపై ఇస్తున్న చేప పిల్లలను బుధవారం ములుగు సొసైటీ పరిధిలోని రామప్ప చెరువులో చేప పిల్లలు చేప పిల్లలను వదిలారు. ఈ చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు సాధు రఘు, ఇరిగేషన్ డీఈ రవీందర్‌రెడ్డి, సొసైటీ కార్యదర్శి కలవాలి అనిల్, ఉపాధ్యక్షుడు బండి సదయ్య, సొసైటీ డైరెక్టర్ పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు కాటాపూర్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-తాడ్వాయి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పల్లె క్రీడాకారుడు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని కాటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు విజయ తెలిపారు. వరంగల్ పట్టణంలో బుధవారం జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14 వాలీబాల్ పోటీలలో 8వ తరగతి విద్యార్థి జి వినయ్ మంచి నైపుణ్యాన్ని కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు హెచ్ఎం సుధాకర్ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన వినయ్ ఎంపికలో ఫిజికల్ డైరెక్టర్ కృషి ఎంతగానో ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రీడా సర్టిఫికెట్ సంపాదించుకుంటే ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సంపాదించుకునేందుకు వీలుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ విజయ, ఉపాధ్యాయులు సక్రునాయక్, జీవన్‌లాల్, గోరంట్ల రాజేష్, పాపారావు, వెంకటేష్, అక్బర్, సమ్మయ్య, సామ్సన్, జైపాల్, శ్రీదేవి, మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.



గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జిల్లాస్థాయి క్రీడలు

నవతెలంగాణ-తాడ్వాయి

స్వాతంత్ర సమరయోధుడు బిర్సాముండా జయంతి వేడుకలను పురస్కరించుకుని గిరిజన సంక్షేమ శాఖ (ఐటిడిఏ) ఏటూర్ నాగారం డిప్యూటీ డైరెక్టర్ పోచం ఆదేశాల మేరకు తాడ్వాయి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రేవతి ఆధ్వర్యంలో జనజతి గౌరవ దివాస్‌గా స్మరించుకుంటూ సాంస్కతిక మనోవికాసానికి చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాసం మొదలైన ఏడు విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏటిడిఓ క్షేత్రయ్య, జిసిడిఓ సుగుణ ప్రధానోపాధ్యాయులు సతీష్ లు హాజరై మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏకలవ్య మోడల్ రిజిస్ట్రేషన్ స్కూల్ గురుకుల పాఠశాలలో గిరిజన ఆశ్రమ పాఠశాల చదువుకున్న విద్యార్థులకు జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీలు పాల్గొనేలా చేస్తున్నామన్నారు. ములుగు జిల్లాలోని అన్ని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని ఆశ్రమ పాఠశాలకు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



టీఎన్జీవోస్ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-ములుగు

టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖ ఉద్యోగులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పోలు రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి విధిగా యూనియన్ సభ్యత్వం తీసుకొని సంఘాన్ని పటిష్టపరుచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, ములుగు సిటీ యూనిట్ కార్యదర్శి ప్రదీప్ , స్పోర్ట్స్ సెక్రటరీ రాంగోపాల్, జేసింత, రవీందర్, యశ్వంత్ కుమార్, శ్రీనివాస్ స్వామి, కుమారస్వామి, కవిత, రాజ్‌మహమ్మద్ పాల్గొన్నారు.

తాసిల్దార్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ బి గిరిబాబును బీజేపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాలు కప్పి ఘనంగా సన్మా నించారు. రెవె న్యూ, భౌగోళిక పరి స్థితులు ప్రజల సమ స్యలు తదిత అంశాలపై చర్చించారు. ఈ కార్య క్ర మంలో బిజెపి మం డల సభ్యత్వ నమోదు ప్రముఖ సలేందర్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుచ్చయ్య, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంతరెడ్డి, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన సురేందర్, కార్యదర్శి మేడిశెట్టి ఓంప్రమా, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మనోజ్, చౌగాని రఘు తదితరులు పాల్గొన్నారు.

జనగామ

నవతెలంగాణ 07

మహబూబాబాద్

గురువారం నవంబర్ 14, 2024 www.navatelangana.com

బాధిత కుటుంబానికి యాదవ్ యంగ్‌స్టార్ యూత్ చేయూత

50 కేజీల బియ్యం అందజేత..



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బొల్ల వీరయ్య కుటుంబానికి యాదవ్ యంగ్ స్టార్ యూత్ అధ్యక్షుడు బొల్ల అనిల్ ఆధ్వర్యంలో వీరయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని యంగ్ స్టార్ యూత్ తరఫున ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈకార్యక్రమంలో కృపాకర్, ఉమేష్, మల్లయ్య, యాకన్న, రాజు, యాదన్న, అనిల్, యాకన్న యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కడియం శ్రీహరిని గ్రామాలకు రాకుండా తరిమికొట్టాలి

మాజీ ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కడియం శ్రీహరిని ఎమ్మెల్యేగా గెలిపించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతు భరోసా, రైతు రుణమాఫీ చేయకుండా రైతుల్ని మోసగించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిని గ్రామాలకు రాకుండా ప్రజలు తరిమికొట్టాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పిలుపునిచ్చారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మోసగించడమే కాకుండా, రైతులను మోసగిస్తూ రైతు భరోసా పూర్తిస్థాయిలో చేయకపోవడంతో కడియంను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల కుమార్, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, మాజీ ప్రజా ప్రతినిధులు సుధీర్ కుమార్, చల్లా చందర్ రెడ్డి, మైలు పాషా, కనకం గణేష్, నాయకులు సుధాకర్, మాతంగి వేదయ్య, ప్రసాద్‌బాబు, గుండె మల్లేశం, ఆకారపు అశోక్, చిట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపాన్ని వినియోగంలోకి తీసుకురావాలి

అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో రోహిత్ సింగ్ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రోహిత్ సింగ్ మాట్లాడుతూ పాలకుర్తిలోని పాల్కురికి సోమనాథుడి స్మృతి వనం వద్ద పరిశుభ్రతను పాటించాలని సూచించారు. శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులు పర్యాటక కేంద్రాలను సందర్శించే విధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. మండలంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈసమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, డీటీ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ రాకేష్, అధ్యాపకులు డీఈఈ శ్యాం, ఆలయ సూపరింటెండెంట్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడలు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

ఈశా ఫౌండేషన్ వారు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించుటకు గాను పురుషులకు వాలీబాల్ క్రీడలను 16వ తేదీన, మహిళలకు త్రో బాల్ 17వ తేదీన ధర్మకంచ లోని మినీ స్టేడియం నందు పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి వెంకట్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశాన్ని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగపరుచుకోవల్సిందిగా కోరారు. ఇతర సమాచారం కొరకు ఈశా ఫౌండేషన్ వారి ఫోన్‌నెంబర్లలో 8247587655, 9177455979 సంప్రదించాలని కోరారు.

పేదింటి పెళ్లికి పెద్దన్నలా..కోడూరు శివకుమార్‌గౌడ్

రూ.5 వేల ఆర్థికసాయం అందజేత..



నవతెలంగాణ-బచ్చన్నపేట

సామాజిక సేవలో ముందుంటున్న కొన్నె శివకుమార్‌గౌడ్ బుధవారం మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన బీర మహేందర్-మాధవిల పుత్రిక అక్షయ వివాహానికి హాజరై వధూ వరులను ఆశీర్వదించి వారి పెళ్లి కానుకగా రూ. ఐదు వేల ఆర్థిక సాయంగా అందించి సమాజ సేవలో చేయడంలో తను ముందుంటానని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్ల సిద్దిరాములు, తాటికొండ నరసింహారావు, చెవెటి శ్రీకాంత్ చిలక శ్రీకాంత్, పసుల కిష్టయ్య, పేర్ల రాజకుమార్, మైల బలరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాస్కిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. పుస్తె మట్టెలు అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

వాస్కిక్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామానికి చెందిన రాగులోతుల పద్మ ఆనందం కూతురు అక్షిత వివాహానికి పుస్తెమట్టెలను బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మా చిన్న ప్రయత్నంతో పేద కుటుంబాలకు సహాయం చేయాలని, మాది చాలా చిన్న ఫౌండేషన్ అని తెలిపారు. వాస్కిక్ ఫౌండేషన్ యాజమాన్యం నిడిగొండ నరేష్ కుమార్, నూకల భాస్కర్ రెడ్డిలు వెంటనే స్పందించి ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్‌రెడ్డి, గణేష్‌లు అందజేశారన్నారు. అడిగినవెంటనే పుస్తెమట్టెలు అందించినందుకు పెళ్లికూతురు వారి కుటుంబ సభ్యులు ఫౌండేషన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గొట్టె చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇమ్మానియేల్‌రాజ్



నవతెలంగాణ-లింగాలఘనపురం

పటేల్ గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గట్టెగొప్పుల సత్యనారాయణ కుమారుడు పురుషోత్తం-రేష్మల వివాహానికి బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా తనయుడు ఇమ్మానియేల్ రాజు నిడిగొండ గ్రామంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో బుధవారం వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బూడిద సదానందం, టీపీసీసీ మండల అధ్యక్షుడు బంద రమేష్, పటేల్ గూడెం పెండ్లి మోహన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నాల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు ఎడ్ల రాజు, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

మండల పశు వైద్యాధికారి అశోక్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

పశువులకు, పాడి గేదెలకు వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి దేవరెడ్డి అశోక్‌రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని రామవరం పురంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్‌లో రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో 58 పశువులకు చికిత్స నిర్వహించామని, 26 ఎదుకు రావడం, 23 దూడలకు నట్టల నివారణ మందులు, 4 గేదెలకు కృత్రిమ గర్భధారణ, 14 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించామన్నారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామని తెలిపారు. శిబిరంలో జేవీవో శివప్రసాద్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వై.రాజేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, గోపాల మిత్రలు చిట్యాల సమ్మయ్య, రాగిని సమ్మయ్య, మధుమోహన్, ఏ.వెంకటయ్య, పశువైద్య సిబ్బంది పాషా, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి







నవతెలంగాణ-తొర్రూర్ రూరల్:

కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు మండలంలోని చెర్లపాలెం పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు జంగా తనూజ కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు నరసింహారావు, ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణ, యాకుబ్ అలీ, సర్వర్లత, కవిత, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు వర్ధంతిని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ కుమార స్వామి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి ఆతను చేసినటువంటి సేవల గురించి, ఆతని రచనల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో ఓ.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు:

మండలంలోని రామన్నగూడెం పాఠశాలలో కాళోజీనారాయణరావు వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్ఎం మచ్చ సోమయ్య మాట్లాడుతూ ఈ ప్రాంత వాసి తెలంగాణ రాష్ట్రం కొరకు పరితపించిన వ్యక్తి తెలంగాణ ఉద్యమ తొలి మలిదశలో తన కవిత్వంతో ప్రజలను తెలంగాణ ఉద్యమం వైపు మళ్లించి నటువంటి మహానుభావుడు అలాంటి వ్యక్తి మన ముందు లేకపోవడం బాధాకరమని, ప్రాంతీయేతరుడు తప్పు చేస్తే ఈప్రాంతం నుండి తరిమి కొట్టాలని ఈప్రాంతం వాడు తప్పు చేస్తే ఇక్కడే పాతిపెట్టాలని ఎప్పుడు అంటుండే వాడని హెచ్ఎం అన్నారు. ఆదివిధంగా పాఠశాల ఉపాధ్యాయులు కూడా కాళోజి గురించి మాట్లాడారు. ఈసమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బాతుకుంచ్ల రమయ్య, పరిధల వెంకటేశ్వర్లు, దాసరి యాదగిరి, బొమ్మనబోయిన రమేష్, ముత్యాల సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనుగుర్తి:

మండల కేంద్రంలో ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో చిన్నాల కట్టయ్య, బేతమల్ల చంద్రయ్య, జాటోతు హరిచందర్‌నాయక్, పింగిలి శ్రీనివాస్, పప్పుల వెంకన్న, గుండు నాగన్న, నాగెల్లి సుధీర్, ఆవుల యాకన్న, రామన్న నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

వైద్యాధికారి మల్లికార్జున్ రావు

ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ.. రికార్డుల పరిశీలన



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. రక్త నమూనా పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రైవేటు వైద్యాన్ని నివారించి ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలను చిన్నారులకు అందజేయాలని సూచించారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఆశా వర్కర్ నెలలో ముగ్గురిని పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఆపరేషన్ లేకుండా నార్మల్ ప్రసవాలు అయ్యేలా కృషి చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలను ఆపరేషన్ కోసం ప్రైవేట్ ఆస్పత్రులు ప్రోత్సహిస్తున్నాయని, వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారులు సిద్ధార్థ రెడ్డి, స్నిగ్ధ స్పందన, సిహెచ్ఓ రమణయ్య, సూపర్‌వైజర్లు ఇంద్రాణి, విజయలక్ష్మితోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌పీ గ్యాస్ సేఫ్టీ క్లినిక్ ప్రోగ్రాం

నవతెలంగాణ-మహబూబాబాద్

విజన్ జూనియర్ కళాశాలలో బుధవారం హెచ్‌పీ గ్యాస్ వారు సేఫ్టీ క్లినిక్ ప్రోగ్రాం కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వీరన్న, హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ బోనగిరి ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థినివిద్యార్థులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మేనేజర్ బోనగిరి ప్రసాద్ మాట్లాడుతూ గ్యాస్ వినియోగంలో తెలిసి తెలియనటువంటి చిన్న చిన్న తప్పుల వలన పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారించుటకు కొన్ని చక్కటి సూచనలు ఇచ్చారు.

ఎన్యుమరేటర్లకు పని ఒత్తిడి తగ్గించాలి

ఎంపీడీవోకు టీపీటీఎఫ్ వినతి



నవతెలంగాణ-గూడూరు

సమగ్ర సర్వే ఎన్యుమరేటర్లకు పని ఒత్తిడి తగ్గించాలని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరబాబుకి టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. పనిఒత్తిడిని తగ్గించాలని, ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ గూడూరు మండల శాఖ అధ్యక్షులు ఈక ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి గండి ఉదయ్ కిరణ్, శ్రీనివాస్, మహేందర్, మమతలు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాయే తమవిధి

ట్రాన్స్ కో డీఈ వై.రాంబాబు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఘన్‌పూర్ పట్టణంలో లోఓల్టేజీ సమస్య తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే తమ విధియని ట్రాన్స్ కో డీఈ వై.రాంబాబు అన్నారు. విద్యుత్తు సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వినియోగదారులకు ఎలాంటి విద్యుత్తు సమస్యలు తలెత్తిన సంబంధిత అధికారులతో తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు వ్యవసాయ వినియోగంలో ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించి, కెపాసిటర్లను బిగించుకుని విద్యుత్ ఆదా చేయాలన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ నిరంతర విద్యుత్ సరఫరా అందించడానికి పాటుపడాలన్నారు. పేరుకుపోయిన విద్యుత్ బకాయిలు వసూలు చేసి, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈకార్యక్రమంలో ఏడీఈ ఘన్‌పూర్ రణధీర్ రెడ్డి, ఏఈ శంకర్, సబ్ ఇంజనీర్ హరిత, ఫోర్ మెన్ రాజేందర్, లైన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, లైన్ మెన్ శ్రీధర్, కాంట్రాక్టర్ అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బాలికల ప్రగతి

వైద్యాధికారిణి డాక్టర్ సంధ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బాలికల ప్రగతి విద్యపైన ఆధారపడి ఉందని క్లస్టర్ వైద్యాధికారిణి డాక్టర్ సంధ్య అన్నారు. బుధవారం శివునిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన బాలికల సాధికారత కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. బాలికలు ఎట్టి పరిస్థితుల్లో మధ్యలో చదువు మానేయొద్దని, ఒక లక్ష్యం ఏర్పరుచుకుని చదవాలని సూచించారు. శరీరక, మానసిక ధారుఢ్యానికి పౌష్టికాహారం తప్పనిసరి తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం రమేష్, సిహెచ్ఓ చింత వెంకట స్వామి, శేషయ్య, ఉపాధ్యాయులు ఉమారాణి, వసంతకుమారి, ప్రదీప్ కుమార్, శ్రీనాథ్, శ్రీకాంత్, లక్ష్మీ ప్రసాద్, సర్వర్ బాషా, శ్రీదేవి, రజని, జ్యోతి, జానకి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సోమ విష్ణువర్ధన్‌బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలను బోధించారన్నారు. ఉపాధ్యాయ వృత్తి అనేది ఎంత ఉత్తమమైనదో పిల్లలకు తెలిసిందన్నారు. ఈకార్యక్రమంలో డీఈవోగా సోహెల్, ప్రధానోపాధ్యాయులుగా ఇ.ధనలక్ష్మి, ఉపాధ్యాయులుగా శివ, అభిషేక్, విష్ణు, కౌశల్, అంజలి పీఈటీలుగా మనీష్ వ్యవహరించారు. పిల్లలందరూ ఉపాధ్యాయులుగా వ్యవహరించినప్పుడు ఉపాధ్యాయులు ఎంత కష్టపడి పనిచేస్తారో అర్థమైందన్నారు. ఉపాధ్యాయ వృత్తి అనేది ఎంత గొప్పదో వారికి తెలిసిందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ సహాయం శ్రీధర్ రెడ్డి, జి.ఉప్పలయ్య, కాసం శ్రీనివాస్‌రావు, వి.తిరుపతి, అల్లి సతీష్‌కుమార్, శోభా రాణి, రూప్సి, మల్లారెడ్డి ఎం.వెంకటేశ్వర్లు, జల్లలగా వీరభద్రం, యుగేందర్, కవితలు పాల్గొన్నారు.

లక్కాకుల సత్యనారాయణ కుటుంబంలో అన్విక

కోయిల గురుస్వామి ఇంటికి మహాలక్ష్మి





నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన లక్కాకుల సత్యనారాయణ కుటుంబంలో మహాలక్ష్మి జన్మించింది. కోయిల గురుస్వామిగా మండలంలో సుపరిచితుడు అయినటువంటి లక్కాకుల సత్యనారాయణ స్వామి-వినోద లకు ముగ్గురు మగ సంతానమే. తమ ఇంటిలో ఆడపిల్ల కావాలన్న ఆనందం తన రెండవ కుమారుడైన అజయ్ నెహ్రూ -నిమిషా దంపతులకు మహాలక్ష్మి లాంటి పాప అన్విక జన్మించింది. దీంతో తాతసత్యనారాయణ ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అనంతరం తమ ఇంటి దేవుళ్లకు పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో మనసాగారం పూల వర్షంతో ఇంటిలోకి తీసుకొచ్చారు. ఆడపిల్ల బరువు అనుకున్న ఈరోజుల్లో మహాలక్ష్మిగా భావించి ఘనంగా స్వాగతం పలికి తీసుకురావడం విశేషం. ఈకార్యక్రమంలో స్వాములు వేణుస్వామి, రాజు, స్వామి, రమేష్, స్వామి, రవీందర్, స్వామి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా ప్రత్యేక శ్రద్ధ

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా కళాశాల విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని జిల్లా ఇంటర్ విద్యా శాఖాధికారి డీఐఈఓ జితేందర్ రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని శివునిపల్లిలో ఇంటర్ కళాశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఆన్ ద జాబ్ ట్రైనింగ్(ఓజేటీ) లో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రి, మోటార్ వైండింగ్, ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతుల కేంద్రం, విద్యుత్తు సబ్ స్టేషన్, కంప్యూటర్ గ్రాఫిక్స్, ఫ్లెక్సీ ప్రింటింగ్ శిబిరాల్లో విద్యార్థులకు సాంకేతిక శిక్షణలో భాగంగా సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. కమలాకర్, అధ్యాపకులు సాంబయ్య, సౌభాగ్య లక్ష్మి, సౌందర్య, ప్రేమ్‌కుమార్, థామస్, గౌతమి, ప్రవంతి, రమేష్, కరుణాకర్, నికిత్ బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.



లక్ష్మయ్య కుటుంబానికి చేయూత

50 కేజీల బియ్యం అందజేత..



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో మురారిగూడెం కాలనీలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన నీలం లక్ష్మయ్య కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్‌నాయక్ సహకారంతో 50 కేజీల బియ్యాన్ని బుధవారం అందజేశారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు బొమ్మకంటి రాంబాబు, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, సువర్ణపాక కృష్ణ, భూక్యా శ్రీను, కొండ సంతోష్, నీలం సాయి, వీరన్న, గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ..



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తొర్రూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం ఆస్పత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కారు డ్రైవర్ పై కేసు నమోదు

నవతెలంగాణ-పెద్దవంగర:

నిర్లక్ష్యం, అతివేగంతో కారు నడిపి ఇద్దరి మృతి కారణమైన ఇన్నోవా కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని గంట్లకుంట పరిధిలోని అవుతాపురం సింగ్ తండాకు చెందిన జాటోతు వెంకన్న(48) తనకున్న కొద్దిపాటి పొలం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం, జలాల్ పురం పరిధిలోని జేత్యానాయక్ తండాలో తమ దగ్గరి బంధువు ఇటీవల మృతి చెందారు. మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి తన తల్లి జాటోతు శాంతమ్మ (63)తో కలిసి బైక్ మీద వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో మండలంలోని వడ్డెకొత్తపల్లి శివారు బ్రిడ్జి సమీపంలో అతివేగంతో ఎదురుగా వస్తున్న ఇన్నోవా కారు ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలు కావడంతో తల్లి కొడుకులు ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుడు వెంకన్న కుమారుడు జాటోతు మోహన్ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ మద్దెల సాయితేజ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాలను కుటుంబీకులకు అప్పగించారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

మాజీ మంత్రి ఎర్రబెల్లి

రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-పెద్దవంగర:

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గంట్లకుంట గ్రామ శివారు అవుతాపురం సింగ్ తండాకు చెందిన జాటోతు వెంకన్న(48), జాటోతు శాంతమ్మ (63) మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన తొర్రూరు ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉన్న మృతదేహాలను ఆయన పరిశీలించారు. అనంతరం తండాను సందర్శించి, మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ క్రియాశీలక నాయకుడు చిలుక బ్రెనస్ (41) అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్‌కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, పసులేటి వెంకటనారాయణ, బారీ వెంకటనారాయణ, కూతురు అనుదీప్, గిరగాని రవి, చెరుకు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ యువసేన కమిటీ చేయూత

50 కేజీల బియ్యం, నిత్యవసరుకులు అందజేత



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామంలో దళిత కుటుంబానికి అంబేద్కర్ యువజన సంఘం "యువసేన కమిటీ" చేయూత నిచ్చింది. బుధవారం ఈమేరకు మాదారపు పరుశురాములు, శ్రీకాంత్ తండ్రి మాదారపు ఉప్పలయ్య (లేటు) పెద్దకర్మ రోజున ఎస్సీ కాలనీ "అంబేద్కర్ యువసేన" యూత్ కమిటీ తరపున 50కేజీల రైస్ బ్యాగ్, ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈకార్యక్రమంలో కాలనీపెద్దలు పెద్ద మల్లయ్య భాషిపంగు సాలయ్య, కమిటీ సభ్యులు పద్మమహేందర్(ఉపాధ్యక్షుడు), బాషిపంగు సరుశురాములు, బాషిపంగు యాకుబ్, బాషిపంగు కృష్ణ, పట్ల రాంబాబు, బాషి పంగు గణేష్, పట్ల వంశీ, పట్ల ఉపేందర్, బాషిపంగు ప్రభాస్ తదితరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రానికి చెందిన తిప్పిరెడ్డి మురళి కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను 1995-1996 పదవతరగతి బ్యాచ్ కి చెందిన సభ్యులు రూ.16 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో నూకల సురేందర్, బోడ ఎల్లయ్య, దేశ్ నరేష్, రాయపురం సారయ్యలు పాల్గొన్నారు.